ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు
## సమర్థనీయం కాదు
భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి
కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ



02

జీహెచ్ఎంసీలో
## ఒకేసారి 27మంది బదిలీ
శనివారం ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్


WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# సినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 22, 2025 | సంపుటి - 21 | సంచిక 277 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




పేదల సొంతింటి కల నెరవేర్చడమే
## లక్ష్యం
- వారి కళ్ళల్లో ఆనందం నింపేందుకే పథకాలు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

02

**ఆళ్లపల్లి, (నినాదం):**

రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వెనకాడటం లేదని, ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండలంలో శనివారం పర్యటించిన పొంగులేటి మూడున్నర కోట్ల వ్యయంతో నిర్మించిన కేజీబీవీ బాలికల విద్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు.

భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ
# ప్రక్షాళన
- రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు
- మూడు విడతల్లో 10వేల సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- అధికారుల సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్21(నినాదం):**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమ మార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు.

రియల్ బూమ్
# తగ్గలేదు..
## కళ్లు తెరిచి చూస్తే వాస్తవాలు కనిపిస్తాయి
- రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందో.. పెరిగిందో తెలుస్తుంది
- మీరు దుష్ప్రచారం చేసినా.. గణాంకాలు అబద్ధం చెప్పవు
- నిర్మాణరంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- 2024-25లో 15.4 శాతం వృద్ధి రేటు నమోదు
- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

02


**హైదరాబాద్, జూన్ 21 (నినాదం):**

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందంటూ కొందరూ కావాలనే పని గట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని... అలాంటి వారు ఒక్కసారి కళ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో "టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "2024- 25 ఆర్థిక సంవత్సరంలో రియల్ ఎస్టేట్ & ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు నమోదయ్యింది. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి చెందింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం రూ.80వేల కోట్లు సమకూర్చింది. తెలంగాణ సర్వీసెస్ ఎకానమీలో ఈ రంగం వాటా 24.9 శాతం. ప్రస్తుతం రెరా దగ్గర 9744 రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్స్ రిజిస్టర్ అయ్యాయి. ఇవి గణాంకాలు కాదు... మా హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి చెంప దెబ్బ" అని వివరించారు. "ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక్క హైదరాబాద్ లోనే 5900 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది.



హుజురాబాద్ ఎమ్మెల్యే
## పాడి కౌశిక్ రెడ్డికి బెయిల్
- బెదిరింపుల కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఉదయం నుంచి ఓరుగల్లులో హైడ్రామా
- కక్షసాధింపు చర్యలంటూ గులాబీ లీడర్ల ఆగ్రహం
- బెయిల్ రాకతో సంబురాల్లో బీఆర్ఎస్ శ్రేణులు
- రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేసిన పాడి

10



డబ్బులు ఇవ్వకపోతే
## ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత
- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక

**సంగారెడ్డి,జూన్21(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు.

▸▸ 2లో..

విరుచుకు పడుతున్న
## ఇజ్రాయిల్
ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం



**టెహ్రాన్, నినాదం:**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాప్◌ారియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్



ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ

తరువాయి2లో..

కేబీఆర్ పార్క్‌ను
## జయశంకర్ పార్క్‌గా మార్చాలి
- 369మందిని పొట్టన పెట్టుకున్న కాసు
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్

02



తెలంగాణ ఉద్యమకారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపించిన నరరూప రాక్షసుడు కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కును ప్రొ.జయశంకర్ నేషనల్ పార్కుగా మార్చాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.

ఎన్నికల సీసీ ఫుటేజీ ఇవ్వడం
## కుదరదు
రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

02

**న్యూఢిల్లీ, నినాదం:**

లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘ వర్గాలు త్రోసిపుచ్చింది. పోలింగ్ సందర్భంలోని సీసీ టీవీ ఫుటేజ్ బహిరంగ పర్చాలన్న రాహుల్ డిమాండ్ సరైందికాదని కూడా ఇసి అభిప్రాయం వ్యక్తం చేసింది.

## హైడ్రా అంటే కూల్చివేతలు కాదు
- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ


02






## యోగా ప్రపంచాన్ని ఏకం చేసింది
02

ఆ ఘనత భారత్‌కు దక్కింది : మోదీ
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక
- విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు
- ప్రత్యేక అతిథిగా హాజరైన పీఎం
- గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర




## జేబులు నింపుకోవడానికే బనకచర్ల ప్రాజెక్ట్
5లో..

- ముందు పోలవరం పూర్తి చేసి చూపండి
- మాజీ ఎంపి హర్షకుమార్ సంచలన వ్యాఖ్యలు

అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ బనకచర్లపై సంచలన ఆరోపణలు చేశారు.. జేబులు నింపుకోవడానికే 81 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు.



## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

**న్యూఢిల్లీ, నినాదం:**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండిరచారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్– భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిరదన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్–ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండిరచారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## జీహెచ్‌ఎంసీలో 27మంది బదిలీ

**హైదరాబాద్, నినాదం:**





టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

ఇరాన్‌లో బెహ్నామ్ షావ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సావ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ప్లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.

## కేబీఆర్ పార్క్‌ను జయశంకర్ పార్క్‌గా మార్చాలి

**హైదరాబాద్, నినాదం:**



తెలంగాణ ఉద్యమకారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపించిన నరరూప రాక్షసుడు కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కును ప్రొ.జయశంకర్ నేషనల్ పార్కుగా మార్చాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్దకు తెలంగాణ బీసీ సంఘాల నేతలతో కలిసి వచ్చిన చింతపండు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కేబీఆర్ పార్కు వద్ద ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కు అంటూ ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. జై తెలంగాణ.. జై బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. 1969లోని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో సీఎంగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 369 మందిని పొట్టన పెట్టుకున్నారని, అలాంటి వ్యక్తి పేరు నగరం నడిబొడ్డున పార్కుకు పెట్టడంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ తెలంగాణ సమాజానికి సిగ్గుచేటు అన్నారు. బీసీ బిడ్డ అయిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును కేబీఆర్ పార్కుకు పెడుతున్నామని, త్వరలోనే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని ఇక్కడినుంచి ప్రొ`లకెయిన్లతో పెకిలించి పారవేస్తామని హెచ్చరించారు. ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కుగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగిస్తే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ నందగాని హరిశంకర్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ చారి, జేఏసీ నేతలు బందారపు నర్సయ్య, రాళ్లబండి విష్ణుచారి, నాగరాజు, బిక్షపతి, సోమాచారి, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ,పంతం శ్రీనివాస్, రవికిరణ్ , సీతా యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేయలేని పనులను ఏడాదిన్నరలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయిందని పేదోడి కన్నీరు తుడిచి అండగా నిలబడి పేదల చిరకాల కోరిక నెరవేర్చాలనే తపనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను విడతల వారీగా అమలు చేస్తున్నామని ఆన్నారు. ఆడబిడ్డలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని ఆన్నారు. హాస్టల్లో చదివే పిల్లలకి సన్న బియ్యంతో భోజన సదుపాయం, 40% మెస్ చార్జీలు పెంచామని, పేదవాడికి జబ్బు చేస్తే మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నామని రైతన్నలు పండించిన వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం ఆన్నారు 10 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసింది కేవలం 15 వేల కోట్ల రూపాయలు మాత్రమే అని, కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో 21 వేల కోట్ల రూపాయలు రైతన్నలకు రుణమాఫీ చేసిందని ఆన్నారు. రైతు భరోసా ద్వారా డబ్బులు రైతన్నల అకౌంట్లో జమ చేశామని ఆన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లులేని పేదలందరికీ విడతలవారీగా ఇండ్లను మంజూరు చేసి గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇప్పటికే రాయపాడు గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో 159 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇండ్లు వచ్చిన వారందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లను త్వరతగతిన పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. నిర్మాణాలు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే బిల్లులు మంజూరు కూడా అదే విధంగా లబ్ధిదారుని ఖాతాలో అమౌంట్ జమ అవుతాయని అన్నారు. ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరైనా ఉంటే నిరాశకు గురి కావద్దని మరో మారు వచ్చే విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. అల్లపల్లి మండల కేంద్రం నుంచి 36 కిలోమీటర్లు అనిశెట్టిపల్లి వరకు డబల్ రోడ్, రేగళ్ల టు మర్కోడు వయా మామకన్ను రహదారికి 38 కోట్లు నిధులు, మండల కేంద్రం నుంచి పెద్ద వెంకటాపురం బీటీ రోడ్డుకి ఫారెస్ట్ అనుమతులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి రాయిగూడెం గ్రామానికి వంతెన నిర్మాణంకు నిధులు మంజూరు చేస్తామని మంత్రి మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివాసి గిరిజన విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడానికి వందమంది ఉండేలా చూసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని అన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్నా ఆదివాసి గిరిజనుల భూములకై ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెట్టొద్దని వాటి సమస్యలు వెంటనే కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ. పిఓ రాహుల్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, తుళ్లూరు బ్రహ్మయ్య, అయోధ్య, జిల్లా జడ్పీ సీఈవో నాగజ్యోతి, డిఆర్డిఏ రవి, ఇల్లందు డిఎస్పి చంద్రబాను, టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై సోమేశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏవో అనిల్ కుమార్, వైద్యాధికారి సంఘమిత్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, శ్రీనాథ్, పెండకట్ల పాపారావు, కాంతు, భరత్, రాము మండల అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

### భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## రియల్ బూమ్ తగ్గలేదు

మొత్తం రిజిస్ట్రేషన్లలో రూ.కోటి, అంత కంటే ఎక్కువ ధర గల ఇళ్ల వాటా 18 శాతంగా ఉంది. ఈ తరహా ఇళ్ల కొనుగోలులో వార్షిక వృద్ధి రేటు 58 శాతంగా నమోదు అయ్యిందని నైట్ ఫ్రాంక్ నివేదిక వెల్లడించింది" అని గుర్తు చేశారు. "రాష్ట్రంలో అర్హులైన వారందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం. తొలి దశలో 4.16 లక్షలు ఇచ్చాం. ప్రతి ఒక్కరూ తలెత్తుకొని గౌరవప్రదంగా జీవించాలనే సంకల్పంతోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టాం"అని చెప్పారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న నిర్మాణ రంగం అభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. "ఈ వేదిక ద్వారా బిల్డర్లు, కొనుగోలుదారులకు ఒక్కటి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రభుత్వం మీ వెంట ఉంది. నిర్మాణ రంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉంది. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ధైర్యంగా అడుగు ముందుకు వేయండి"అని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, గంద్ర సత్యనారాయణ రావు, క్రెడాయ్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హైడ్రా అంటే కూల్చివేతలు కాదు



**హైదరాబాద్, నినాదం:**

సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్కు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటవ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిరదని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్‌ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

# డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్‌ఆర్ దిగ్బంధిస్తాం

**సంగారెడ్డి,జూన్21(నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు రూ.3 వడీకి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీసుకోన్న పంట రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలుపడంతో ఎంతో మంది రైతులు బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించారన్నారు. అప్పులు చెల్లించిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు భరోసా కలిపించేందుకు కేసీఆర్ రైతు బీమా పథకంను అమలు చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రైతులు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. రైతులకు భాకీ ఉన్న రూ.12 వేలు ముందుగా రైతుల ఖాతాలో జమా చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో పంటల బీమా పథకంను అమలు చేస్తామని ప్రకటించి, మాట తప్పడం జరిగిందన్నారు.




IN THE COURT OF THE HON'BL XX JR. CIVIL JUDGE, CITY CIVIL COURTAT : HYDERABAD

OS No. 1810 of 2023

Between : State Bank of India SMEC, SECUNDERABAD ...Plaintiff

And M/s. Joysna Sai Saloon ...Defendant

To M/s. Joysna Sai Saloon Rep. by its Prop. N. Santosh Shop No. 8-4-390/A/15/A,PremNagar, Erragadda, Hyderabad-500018.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs. 2,73,413/- (Rupees Two Lakhs Seventy Three Thousand Four Hundred and Thirteen only) before the Hon'ble XX Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 24-06-2025 for your appearance. You have to appear before Hon'ble XX Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

By order of the Hon'ble XX Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad

M.P. SANJAY

Advocate for the Plaintiff H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad - 500 009 Ph :040-29558473, Cell : 888562542

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE -CUM- XIV ADDL. METROPOLITAN MAGISTRATE :RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR

O.S.No. 427 OF 2025

Between: 1.Zahida Sayeed W/o. Late Syed Shujaath Ali Sayeed 2.Syed Nusrath Ali S/o. Late Syed Shujaath Ali Sayeed ...Plaintiffs

And The Tahsildar/M.R.OAbdullapurmet Mandal Ranga Reddy District & another ...Defendants

To All concerned ...Defendant No.2

NOTICE

Please take notice that the above named plaintiff have filed above suit for declaration to declare the plaintiff as Legal Heirs of Late Syed Shujaath Ali Sayeed @ Syed Shujaat Ali Sayeed S/o. Syed Yousuf Ali who died intestate on 05-05-2008 in respect of the suit schedule property and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 10.07.2025 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

SUIT SCHEDULE PROPERTY

All that piece and parcel of Open Land bearing Plot No.175, in Sy.No.322 & 279, admeasuring 205 Sq.yards or 171.39 Sq.Mtrs, situated at Batasingaram Village & Grampanchayath, Hayathnagar Revenue Mandal, Now Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and Registration at Sub-Registrar Office, Pedda Amberpet, Ranga Reddy District and bounded by: N: Plot No.174, S:30" Wide Road, E : Part of Plot No.165, W: 30" Wide Road

// By Order of the court //

Parne Indra Reddy

Advocate Plot No.7, Sy.no.208, Near SBI Bank, Abdullapurmet, R.R.District Ph: 99480 92138


## ఎన్నికల సీసీ ఫుటేజీ ఇవ్వడం కుదరదు

ఓటర్ల గోప్యత, వారి భద్రతా సమస్యలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950/1951లో నిర్దేశిరచిన చట్టపరమైన స్థితికి, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది విరుద్ధమని చెబుతున్నారు. ఏదైనా సమూహం లేదా వ్యక్తి, ఓటర్లను సులభంగా గుర్తించడానికి వీలుగా ఫుటేజ్‌ను బహిర్గత పర్చడంవల్ల ఓటు వేసిన ఓటర్లు, ఓటు వేయని వారు ఇద్దరూ సామాజిక వ్యతిరేకుల ఒత్తిడి, వాళ్ల నుంచి వివక్ష, బెదిరింపులకు గురవుతారని తెలిపింది. అంతేకాదు, ఉదాహరణకు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ఒక నిర్దిష్ట బూత్‌లో తక్కువ ఓట్లు వస్తే, అఅ□ప ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు ఓటు వేశారో, ఏ ఓటరు ఓటు వేయలేదో సులభంగా గుర్తించగలుగుతుంది. ఆ తర్వాత, ఓటర్లను వేధించవచ్చు లేదా బెదిరించవచ్చు అని ఎన్నికల సంఘం వర్గాలు అంటున్నాయి. కాగా, తాజాగా జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం)**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేది 21-03-2024తో జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, రుణగ్రహీత/హామీదారుడు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరారు.
సెక్యూర్డ్ ఆస్తిని **28-06-2024**న స్వాధీనం చేసుకున్నారు..
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోపు** బకాయిలు తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండర్లను కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను రుణగ్రహీత/హామీదారు దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు వారికి ఉంది.
**ఖాతా పేరు/ రుణగ్రహీత / యజమాని / భాగస్వాములు / హామీదారులు / ఆస్తి యజమాని మొదలైన వారి పేరు & చిరునామా:**
**1) మెస్సర్స్ మహాలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్, ప్రతినిధిగా భాగస్వామ్య సంస్థ 1) శ్రీమతి దిద్దిగం గిరిజ భర్త శ్రీ డి.శ్రీనివాస్, 2) శ్రీ క్యాసా రమేష్ భర్త శ్రీ రాజశేఖరం మరియు 3) శ్రీమతి లావుద్య విజయ, భర్త శ్రీ వీరన్న,** డి.నెం.1-109, సర్వే నెం.241/1, జిల్లెల్లగడ్డ గ్రామం, హుస్నాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ - 505466,
**2) అక్కనపల్లి రాజయ్య, తండ్రి రాజమౌళి,** డి.నెం. 1-109, సర్వే నెం. 241/1, జిల్లెల్లగడ్డ గ్రామం, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా - 505 466,
**3) దిద్దిగం గిరిజ, భర్త శ్రీనివాస్,** ఇం.నెం.1-48, మిజాపూర్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా - 505 466.
**4) గణారపు రమణ, భర్త లక్ష్మీ నారాయణ,** ఇం.నెం. 9-180, హుసూరాబాద్, వరంగల్ రోడ్, కరీంనగర్ జిల్లా- 505 468.
**5) గోగుల రాధిక, భర్త రాజేందర్,** ఇం.నెం. 11-40/1/2, అక్కన్నపేట్ రోడ్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా- 505 467.
**6) గౌరిశెట్టి విజయ లక్ష్మి, భర్త లక్ష్మయ్య,** ఇం.నెం. 10-93, మెయిన్ రోడ్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505 467.
**7) లావుద్య వేరన్న నాయక్, తండ్రి లచ్చానాయక్,** ఇం.నెం. 1-2-/3, జిల్లెలగడ్డ, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా-505 467.
**8) లావుద్య విజయ, భర్త వీరన్న నాయక్,** ఇం.నెం. 1-29/3, జిల్లెలగడ్డ, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505 467.
**9) పొనగంటి లీలావతి, భర్త లింగారావు,** ఇం.నెం. 11-33/5/ఎం, రావుస్ కాలనీ, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505 467.
**10) పుల్ల సుప్రియ, తండ్రి సదానందం,** ఇం.నెం. 5-35, ఎస్‌సి కాలనీ, హసన్‌పర్తి, చింతగట్టు, హన్మకొండ జిల్లా- 506 015.
**11) కె. రమేష్ తండ్రి క్యాసా రాజశేఖరం, ప్రొప్రైటర్: శ్రీనివాస్ ఆయిల్ మిల్,** హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505466.
**12) సంద్రు నిరోషా, భర్త నాగేందర్,** ఇం.నెం. 4-13, గండి నగర్, హసన్‌పర్తి, హన్మకొండ జిల్లా- 506 371.
**13) తీరాల లక్ష్మణ్, తండ్రి వీరమల్లు,** ఇం.నెం. 12-25, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505467.
**14) తాటికొండ శ్రీనివాస్, తండ్రి వెంకటేశం,** ఫ్లాట్ నం. 2, ఇం.నెం. 2-8-85/1/బి, డిఎంఆర్ నిలయం, ముకరంపుర, శివాజీ నగర్, హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా- 505001.
**15) తాటిపల్లి వెంకటేశ్వర్లు,** తండ్రి మల్లయ్య, ఇం.నెం. 3-8-118, రెడ్డి కాలనీ, హన్మకొండ జిల్లా- 506 001,
**16) యమ్సాని భాస్కర్, తండ్రి కుమార్,** ఇం.నెం. 5-147, బొమ్మనపల్లి, చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా- 505 472.
**17) యమ్సాని కిరణ్, తండ్రి భాస్కర్,** ఇం.నెం. 5-147, బొమ్మనపల్లి, చిగురుమామిడి, కరీంనగర్ జిల్లా- 505 472,
**18) తాటిపల్లి కరుణ, భర్త వీరేశం,** ఇం.నెం. 5-96, బొమ్మనపల్లి, సైదాపూర్, కరీంనగర్ జిల్లా- 505472.
**ఖాతా నం. 41514349351, 39443571427 & 62488951244.**
**తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ**
**1)** ఎస్ఆర్ఓ భీమదేవరపల్లి వద్ద నమోదిత సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1739/2016 తేది: 26.09.2016 ప్రకారం మెస్సర్స్ మహా లక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్, జిల్లెలగూడ గ్రామం, సంస్థ నమోదిత నెం. 554 ఆఫ్ 2016 ప్రతినిధిగా మేనేజింగ్ పార్ట్‌నర్స్: 1) దిద్దం గిరిజ భర్త డి.శ్రీనివాస్, 2) శ్రీ క్యాసా రమేష్ తండ్రి రాజశేఖరం, 3) శ్రీమతి విజయ లావుద్య భర్త శ్రీ వీరన్న పేరున ఉండి కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ మండలం, జిల్లెలగూడ గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న 1384 చ.అ.ల (ఆర్‌సిసి) ప్లింత్ ఏరియాతో ఆఫీస్ బ్లాక్ మరియు 140.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో డిజి గది, 1920.00 చ.అ.ల (ఆర్‌సిసి) ప్లింత్ ఏరియాతో లేబర్ రూమ్స్, 1171.70 చ.అ.ల (ఎసి షీట్స్) ప్లింత్ ఏరియాతో బొవెర్ గది, 39,000.00 చ.అ.ల ద్వారా కవర్ చేయబడి ఉండి తదుపరిగా నిర్మించబడిన ఎసి టిన్ షీట్ రూఫ్ రా కాటన్ షెడ్, 13,257.00 చ.అ.ల బాలే ప్రెస్ ఎస్‌హెచ్‌డి (ఎసి షీట్స్) & కాటన్ జిన్నింగ్ ప్లింత్ ఏరియాతో 21175.00 చ.గ.లు లేదా 17,7104 చ.మీ.లు లేదా ఎ.4.15 గుం.ల విస్తీర్ణము గల ఉమ్మాపూర్ రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.241/1లో ఇం.నెం. 1-109 గల ఆర్.సి.సి. & జింక్ షీట్స్ రూఫ్ నిర్మాణం యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: శ్రీమతి నాగమల్ల ఝాన్సీ లక్ష్మి మరియు 3 ఇతరుల భూమి, పశ్చిమం: శ్రీమతి నాగమల్ల ఝాన్సీ లక్ష్మి మరియు 3 ఇతరులు భూమి, ఉత్తరం: 100 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: శ్రీమతి నాగమల్ల ఝాన్సీ లక్ష్మి మరియు 3 ఇతరుల భూమి.
**2)** సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.765/2005 తేది: 13.05.2005 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి దిద్దిగం గిరిజ భర్త శ్రీ శ్రీనివాస్‌కు చెందిన కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామంలోని ఇంటి నెం.10-353 సమీపంలోని సర్వే నెం. 57/ఎల్‌లో 100.00 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న నివాస ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: శ్రీ దొంగల వెంకట రాజం ఖాళీ స్థలం, పశ్చిమం: పిడబ్ల్యుడి రోడ్డు, ఉత్తరం: శ్రీ అంచు వెంకట రాజం ఇల్లు, దక్షిణం: శ్రీ గంప రాజమౌళి ఖాళీ స్థలం.
**3)** సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.347/2018 తేది: 14.02.2018 ప్రకారం నమోదై ఉండి శ్రీ లావుద్య వీరన్న తండ్రి శ్రీ లచ్చా నాయక్‌కు చెందిన సిద్దిపేట్ జిల్లా, హుస్నాబాద్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఇం.నెం. 10-58/ఎ సమీపాన సర్వే నెం. 201లోని 306.11 చ.గ.లు లేదా 255.91 చ.మీ.ల విస్తీర్ణము గల నివాస ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: చోల్లేటి శంకరయ్య ఖాళీ స్థలం, పడమర: 10 అడుగుల రోడ్డు, ఉత్తరం: చోల్లేటి శంకరయ్య ప్లాట్, దక్షిణం: ఇతరుల ప్లాట్లు.
**4)** సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.683/2018 తేది: 24.03.2018 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి లావుద్య విజయ భర్త శ్రీ లావుద్య వెర్రన్నకు చెందిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ గ్రామం మరియు మండలంలో ఉన్న ఇంటి నెం.10-58/ఎ సమీపాన సర్వే నెం.233లోని 438.88 చ.గ.లు లేదా 366.92 చ.మీ.ల విస్తీర్ణము గల నివాస ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: 10 అడుగుల రోడ్డు, పడమర: శ్రీ కాయిత రాజి రెడ్డి ప్లాట్, ఉత్తరం: 10 అడుగుల రోడ్డు, దక్షిణం: శ్రీమతి తోడుపునూరి వసంత & ఇతరుల ప్లాట్. (కొలతలు తూర్పు వైపున ఉత్తరం నుండి దక్షిణం: 86'×50' కొలతలు పశ్చిమం వైపు ఉత్తరం నుండి దక్షిణం: 72'×50')
**5)** సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.360/2018 తేది: 15.02.2018 ప్రకారం నమోదై ఉండి శ్రీమతి లావుద్య విజయ భర్త శ్రీ లావుద్య వెర్రన్నకు చెందిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న ఇంటి నెం.17-4/8 సమీపంలోని సర్వే నెం. 124/బి లో 2178.00 చ.గ.లు లేదా 1820.8 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న నివాస ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ లావుద్య దాసు మరియు శ్రీ భద్రు నాయక్ ప్లాట్, పశ్చిమం: శ్రీ భూక్య మరియు ఇతరుల ప్లాట్, ఉత్తరం: 15 అడుగుల రోడ్డు, దక్షిణం: శ్రీ మల్లా రెడ్డి ఖాళీ స్థలం. (కొలతలు 103' × 190'.3')
**6)** 27.01.1987 నాటి కరీంనగర్‌లోని సబార్డినేట్ జడ్జి యొక్క ఓ.ఎస్.నెం. 97/1985లోని ఫైనల్ డిక్రీ ప్రకారం శ్రీ క్యాస రాజశేఖరంకు చెంది ఉండి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ గ్రామం మరియు మండలంలో సర్వే నెం.లు 223/ఎ మరియు 224/ఎ లోని దక్షిణ పోర్షన్‌లో ఎ.0.38 గుం.ల విస్తీర్ణము గల శ్రీ శ్రీనివాస ఆయిల్ మిల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పబ్లిక్ వే, పశ్చిమం: శ్రీ బి. లక్ష్మీ కాంతారావు ఇల్లు, ఉత్తరం: శ్రీ అవుసుల సీనయ్య ఇల్లు, దక్షిణం: శ్రీ తాడా కిష్ట రెడ్డి ఇల్లు.
**7)** సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 3850/2012 తేది: 24.11.2012 ప్రకారం నమోదై ఉండి శ్రీ యమసాని భాస్కర్ తండ్రి శ్రీ లచ్చయ్యకు చెందిన కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ గ్రామం మరియు మండలంలో ఉన్న సర్వే నెం. 21/ఎ లోని 213.33 చ.గ.లు లేదా 177.40 చ.మీ.ల విస్తీర్ణం గల నెం. 16-81ఎన్/2/1/సి గల భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ సంపతి రాజి రెడ్డి భూమి, పశ్చిమం: 80 అడుగుల నాగారం రోడ్, ఉత్తరం: శ్రీ సంపతి రాజి రెడ్డి భూమి, దక్షిణం: శ్రీ బడుకోలు సురేందర్ రెడ్డి భూమి.
**బకాయి మొత్తం: తేది: 21.06.2025 నాటికి రూ.2,83,62,920-00 (రూపాయలు రెండు కోట్ల ఎనభై మూడు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మాత్రమే).**
తేదీ : 21-06-2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0111012099 | తూళ్ళ రమేష్ & తూళ్ళ సంపూర్ణ & జుట్టుకొండ రాజు | తెలంగాణ, పిన్: 506005, వరంగల్, పి.ఓ రంగశాయిపేట్ (వరంగల్), వరంగల్, చర్చ్ దగ్గర, వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం, నక్కలపల్లి గ్రామంలో ఇ.నెం. 1-87 (పాత), 34-1-88 (కొత్త) తో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్రస్తుతమున్న 15' వెడల్పు రోడ్డు, పడమర: తూళ్ళ ఎల్లయ్య గృహము, దక్షిణం: తూళ్ళ సాంబయ్య గృహము, ఉత్తరం: 8' వెడల్పు ప్యాసేజ్. | 20-05-2025 | రూ. 6,12,842/- | Rs.15,19,965/- & Rs.3,79,991/- | 27-06-2025 | 25.07.2025న మ॥ 3.00గం॥ల వరకు. |

**వేలం ప్రదేశము:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మున్సిపల్ ఆఫీస్, బోయిగల్లీ రోడ్ ఎదురుగా, వీక్లీ బజార్, శివాజీనగర్, తిరుమల టాకీస్ క్రాస్ రోడ్, నిజామాబాద్-503001
**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లెయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదీన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లెయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ద లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.
తేది: 22.06.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున





# అంతర్జాతీయ వైద్య విజ్ఞాన సదస్సు విజయవంతం

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- యశోద హాస్పిటల్స్ కు ప్రశంసల వెల్లువ
- 1000 మందికి పైగా వైద్యులు, ఆరోగ్య సంరక్షణ ఏఐ సాంకేతిక నిపుణులతో "ఆరోగ్యరంగంలో కృత్రిమ మేధ" అంతర్జాతీయ వైద్య విజ్ఞాన సదస్సు విజయవంతం



**హైదరాబాద్, 21 జూన్, 2025:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ-కృత్రిమ మేధ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తోంది, ఇది రోగ నిర్ధారణ, చికిత్స రోగుల సంరక్షణలో అనేక విధాలుగా సహాయపడుతుంది. కృత్రిమ మేధ ఏఐ-ఆధారిత సాంకేతికతలు రోగ వైద్య నివేదికలను విశ్లేషించడంలో, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో మందులను అభివృద్ధి చేయడంలో వైద్యులకు ఎంతగానో సహాయపడు తున్నాయి. "విప్లవాత్మక ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ భాగస్వామ్యం" అనే అంశంపై దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమావేశాన్ని యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు, వైద్య పరిశోధకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఏఐ సాంకేతిక నిపుణులు సహా 1000 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, శ్రీ. డి. శ్రీధర్ బాబు, యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ శ్రీ గోరుకంటి రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మాట్లాడుతూ.. సాంకేతికతతో కూడిన రోగ నిర్ధారణ, భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థను నిర్మించుకోవడానికి ఇలాంటి వేదికలు ఎంతో కీలకం అని మంత్రి వ్యాఖ్యానించారు. ఇలాంటి వేదికల వల్ల ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ-కృత్రిమ మేధ) యొక్క ప్రాముఖ్యతపై అవగాహనను పెంచుతుంది మరియు కృత్రిమ మేధ సాంకేతికతలను సమర్థవంతంగా స్వీకరించడంలో ఆరోగ్య సంరక్షణ సంస్థలకు మద్దతిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండటానికి కట్టుబడి ఉంటుందని, ప్రజారోగ్యం పౌర సేవల్లో కృత్రిమ మేధస్సు ఏఐ యొక్క పరివర్తన పాత్రను ఆయన వివరించారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవస్థాపకులు చైర్మన్ శ్రీ గోరుకంటి రవీందర్ రావు మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో సంక్లిష్టమైన వైద్య-ఆరోగ్య సంరక్షణ డేటాను విశ్లేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి కృత్రిమ మేధ ఏఐ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఏఐ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దాని అభివృద్ధి మరియు ఉపయోగంపై ఎంతో బాధ్యతాయుతంగా ఉండాలని శ్రీ రవీందర్ రావు తెలిపారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్. చినబాబు సుంకవల్లి మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మకమైన చారిత్రక మార్పు, క్లినికల్ ప్రాక్టీస్ లో కూడా కృత్రిమ మేధస్సు అద్భుతాల్ని సృష్టిస్తుంది. ఈ సదస్సులో డయాగ్నస్టిక్ ఇంటెలిజెన్స్ ప్రెడిక్టివ్ అనలిటిక్స్, ఎనేబుల్ పర్సనలైజ్డ్ అంకాలజీ, రోబోటిక్ ప్రెసిషన్ సర్జరీ, ఫార్మా మరియు హాస్పిటల్ ఆపరేషన్లలో ఇన్నోవేషన్, ఎథికల్ ఏఐ పబ్లిక్ హెల్త్ పాలసీ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు డాక్టర్. చినబాబు తెలియజేసారు.

# మహిళలను కించపర్చడం వెనుక పెద్ద కుట్ర

- హిందూ ధర్మంపై దాడిని తిప్పికొట్టండి
- రామచంద్రమిషన్ చేస్తున్న సేవలు భేష్
- యోగా ప్రపంచానికి మోదీ అందించిన మహా యోగం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్) :** మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపరుస్తూ ఆంధ్రాలో కొందరు చేస్తున్న వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇట్లాంటి వ్యాఖ్యలతో హిందూ మహిళల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసి అన్యమతంలోకి మార్చుకోవాలనే కుట్ర జరుగుతోందన్నారు. ఇది ముమ్మాటికీ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈరోజు మధ్యాహ్నం మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా వేడుకలకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ,అన్ని టెన్షన్లు దూరం చేసిన మానసిక ప్రశాంతత కలిగించే శక్తి యోగా, ధ్యాన ప్రక్రియలకు ఉందని చెప్పారు. ఈ విషయంలో రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. హిందూ ధర్మ రక్షణ కోసం రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని అభిప్రాయ పడ్డారు. ఉదయం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ, యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి మోదీయేనని కొనియాడారు. ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన 2014లో ఇదే రోజున జూన్ 21 ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా 'యోగా' గొప్పతనాన్ని, యోగావల్ల జరిగే మేలును వివరిస్తూ 'అంతర్జాతీయ యోగా డే' నిర్వహించాలని ప్రతిపాదించిన నాయకుడు మోదీ. ఆయన కృషివల్లే ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. ఇయాళ ప్రపంచలోని 200 దేశాలకుపైగా ప్రజలు యోగా దినోత్సవాలు జరుపుకుంటున్నారంటే మోదీ చేసిన కృషి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఉన్న నిబద్దతే కారణం అని పేర్కొన్నారు. ఇయాళ ప్రపంచంలో ఏ దేశాల మధ్య చూసినా ఉద్రిక్త పరిస్థితులే కన్పిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్దాలతోపాటు పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద చర్యలతో ప్రపంచమంతా ఆందోళన చెందుతోంది. ఇటువంటి తరుణంలో దేశాల మధ్య, మనుషుల మధ్య వైరం తగ్గించడానికి యోగా ఎంతో మేలు చేస్తుంది. టెన్షన్లను దూరం చేసి మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించే సాధనమే యోగా. యోగ అంటే సాధన చేయడం.. అంతిమంగా మానవత్వాన్ని సాధించడమే యోగా లక్ష్యం. ప్రపంచమంతా మానవత్వం పరిమళిస్తే ఇక యుద్దాలకు తావే ఉండదు. అంతటి గొప్ప శక్తిని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి అందించిన మహా'యోగమే యోగా.. అని తెలిపారు. పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతూ బీపీ, షుగర్ వంటి అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నాం. యోగాతో వాటిని దరి చేరనీయకుండా చేయవచ్చు. సంవత్సరంలో ఒకరోజు మాత్రమే యోగా చేసి చేతులు దులుపుకునేందుకు ఇది పెళ్లిరోజో, పుట్టినరోజో కాదని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం బాగుండాలంటే, టెన్షన్ ను జయించాలంటే నిత్య సంతోషంగా ఉండాలంటే ప్రతిరోజు యోగాను మన జీవితంలో తప్పనిసరిగా భాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

# టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా యోగ డే సందడి

**కుత్బుల్లాపూర్, జూన్ 21 (నినాదం న్యూస్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ , సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ పాఠశాలల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి యోగ గురువులు గా టి వి ఆర్ మోడల్ హై స్కూల్ లో గుంజి రఘు, సత్యవాణి విద్యానికేతన్ హైస్కూల్ లో కే అనిత పాల్గొని విద్యార్థులకు యోగబ్యాసం చేయిస్తూ యోగా ద్వారా కలిగే ఉపయోగాలు, ఆరోగ్య లాభాలపై అవగాహన కల్పించారు. ఆసనాలు వేసి నేర్పించి వాటి ప్రయోజనాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఆ నాటి రుషులు, మహర్షులు , మునీశ్వర్లు,సైతం యోగా ద్వారా శరీర దృఢత్వం, జ్ఞాన సంపత్తులుగా ప్రాచుర్యం పొందారు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో కరోనా వంటి రోగాల నుండి రక్షణకు యోగా ఒక వరం అని పేర్కొన్నారు.ప్రాణాయామం ద్వారా శరీరంలోని 72 వేల నాడీ వ్యవస్థ ద్వారా పాదాల నుండి మెదడు వరకు నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేసి ఆయుష్షు పెంచుతుంది అని తెలిపారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా యావత్ భారతదేశం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటుందన్నారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, డైరెక్టర్ పూర్ణిమా రెడ్డి లు " అంతర్జాతీయ యోగా దినోత్సవం " శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి క్యాడేట్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ జయరాజు పాల్గొన్నారు




**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం)**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేదీ: 05-08-2024తో జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, రుణగ్రహీత/హామీదారుడు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరారు.
సెక్యూర్డ్ ఆస్తిని **25-10-2024**న స్వాధీనం చేసుకున్నారు..
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోపు** బకాయిలు తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండర్లను కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను రుణగ్రహీత/హామీదారు దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు వారికి ఉంది.
**ఖాతా పేరు/ రుణగ్రహీత / యజమాని / భాగస్వాములు / హామీదారులు / ఆస్తి యజమాని మొదలైన వారి పేరు & చిరునామా: శ్రీ అవుతు వెంకట రమేష్, తండ్రి శ్రీ అవుతు చంద్ర రెడ్డి,** ఫ్లాట్ నెం 175/సి, 2వ అంతస్తు, అడ్డగుట్ట సొసైటీ, కూకట్‌పల్లి, విజేత కళాశాల దగ్గర, హైదరాబాద్-500 085. **మరియు శాశ్వత చిరునామా: శ్రీ అవుతు వెంకట రమేష్, తండ్రి శ్రీ అవుతు చంద్రా రెడ్డి,** ఇం.నెం. 6-101, నూతక్కి, మంగళగిరి, గుంటూరు-522303. **మరియు శ్రీ అవుతు వెంకట రమేష్, తండ్రి శ్రీ అవుతు చంద్ర రెడ్డి,** ఇం.నెం. 5-12-68, ప్లాట్ నెం.14 నుండి 18/ఙ, మంగాపురం, న్యూ హౌసింగ్ కాలనీ, మీర్‌పేట్ మండలం, రంగారెడ్డి జిల్లా-500040. **ఖాతా నం. 39654288257 & 39683531956**
**తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ**
**శ్రీ అవుతు వెంకట రమేష్ తండ్రి శ్రీ అవుతు చంద్ర రెడ్డి పేరున ఉండి ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 85/2020 తేది: 19.12.2020** ప్రకారం టిఎస్-500051, హైదరాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్, మంగాపురం న్యూ హౌసింగ్ కాలనీలో ఉన్న సర్వే నెం.31, ఫ్లాట్ నెం. 14 నుండి 18/ఙ వరకు ఉన్న, 151 చ.గ.లు మరియు దానికి సమానమైన 126.3 చ.మీ.ల విస్తీర్ణము గల గ్రౌండ్ ఫ్లోర్ (1210 చ.అ.లు) మరియు మొదటి అంతస్తు (1210 చ.అ.లు) కలిగిన మొత్తం 2420 చ.అ.ల నిర్మిత ఏరియాతో ఎంసిహెచ్ నెం. 5-12-68 గల నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.14 నుండి 18/ఐ, తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.15 నుండి 18/కె, పశ్చిమం: ప్లాట్ నెం.14 నుండి 18/సి.
**బకాయి మొత్తం: 20-06-2025 నాటికి రూ.1,02,27,300-00 (రూపాయలు ఒక కోటి రెండు లక్షల ఇరవై ఏడు వేల మూడు వందలు మాత్రమే)**
తేదీ : 20-06-2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం)**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్నారు, ఈ చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేదీ: 05.05.2018తో జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, రుణగ్రహీత/హామీదారుడు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరారు.
సెక్యూర్డ్ ఆస్తిని **21-07-2018**న స్వాధీనం చేసుకున్నారు..
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోపు** బకాయిలు తిరిగి చెల్లించకపోతే, క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండర్లను కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను రుణగ్రహీత/హామీదారు దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాము. బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునే హక్కు వారికి ఉంది.
**ఖాతా పేరు/ రుణగ్రహీత / యజమాని / భాగస్వాములు / హామీదారులు / ఆస్తి యజమాని మొదలైన వారి పేరు & చిరునామా: (1) మెస్సర్స్ స్టార్‌లెట్ అగ్రి సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పంతంగి రవి,** ఫ్లాట్ నెం. 502, శ్రీ లక్ష్మి నిలయం అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.912, స్వామి అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ భారతదేశం-500 081. **(2) శ్రీ పంతంగి రవి, మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్ స్టార్లెట్ అగ్రి సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 502, శ్రీ లక్ష్మి నిలయం అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం.912, స్వామి అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, భారతదేశం-500081. **(3) శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి తండ్రి శ్రీ పి జనార్ధనరావు,** ఫ్లాట్ నెం.936, 1వ అంతస్తు, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. **(4) శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి తండ్రి శ్రీ పి జనార్ధనరావు,** నెం 50608, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్, హైటెక్ రైల్వే స్టేషన్ దగ్గర, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **(5) శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి తండ్రి శ్రీ పి. జనార్ధనరావు,** ఫ్లాట్ నం. 101, పెగాసస్ బ్లాక్, ఎ బ్లాక్, మీనాక్షి స్కై లాంజ్, హైటెక్స్, ఖానమెట్, హైదరాబాద్-500081. **(6) శ్రీ దుల్లిపాళ్ల సాయిలత, భర్త శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి,** ఫ్లాట్ నెం 101, పెగాసస్ బ్లాక్, ఎ బ్లాక్, మీనాక్షి స్కై లాంజ్, హైటెక్స్, ఖానమెట్, హైదరాబాద్-500081. **(7) శ్రీ దుల్లిపాళ్ల సాయిలత, భర్త శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి,** ఫ్లాట్ నెం. 936, 1వ అంతస్తు, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. **(8) శ్రీ దుల్లిపాళ్ల సాయిలత, భర్త శ్రీ దుల్లిపాళ్ల రవి పంతంగి,** నం. 50608, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్, హైటెక్ రైల్వే స్టేషన్ దగ్గర, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **ఖాతా నం. 64148173694.**
తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ
**ఆస్తి 1:** ఆంధ్ర ప్రదేశ్-523301 (అర్బన్), గుంటూరు, నల్లపాడు, బిల్డింగ్ టవర్ నెం. 3-1-341, ఫ్లోర్ నెం.1, ఇంటి నెం. 38/1 వద్ద ఉన్న సర్వే నెం.లు: 38/1 గల గోల్డెన్ హోమ్స్ భవనంలోని నివాస ఫ్లాట్ నం. 114. మొత్తం ఏరియా విస్తీర్ణము: 1410 చదరపు అడుగులు అవిభాజ్య వాటా 63 చదరపు గజాలు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం.6276/2007 తేదీ 08.08.2007. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం.
**ఆస్తి 2:** ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, విజ్ఞాన్ కాలేజ్ సమీపాన, చేబ్రోలు గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న శ్రీ రవి పంతంగి తండ్రి పి.జగన్నాథ రావుకి చెందిన సేల్ డీడ్ నం. 03/2005 & 05/2005 తేదీ 03.01.2005 ప్రకారం సర్వే నంబర్ 21/8,9లో భాగముగా ఎ.4-84 సెంట్ల విస్తీర్ణము గల వ్యవసాయేతర భూమి యావదాస్తి.
**సరిహద్దులు: ఐటం నం.1 (అమ్మకపు దస్తావేజు నం. 03/2005),** తూర్పు: భూమి జనం వెంకట సుబ్బమ్మ మరియు ఇతరులకు చెందినది, దక్షిణం: సర్కార్ డొంకా, పశ్చిమం: భూమి పాల వెంకటేశ్వర రెడ్డికి చెందినది. ఉత్తరం: భూమి చల్లా సాంబి రెడ్డికి చెందినది, విస్తీర్ణం: ఎకరాలు. 1-50 సెంట్లు.
**ఐటం నం.2 (అమ్మకపు దస్తావేజు నం. 03/2005),** తూర్పు: భూమి సూర్యదేవర విజయలక్ష్మికి చెందినది, దక్షిణం: భూమి అల్లం సుబ్బయ్యకు చెందినది, పశ్చిమం: భూమి జనం వెంకట సుబ్బమ్మ మరియు ఇతరులకు చెందినది. ఉత్తరం: భూమి బీర్ల తిరుపతి రెడ్డికి చెందినది, విస్తీర్ణం: ఎకరాలు. 1-84 సెంట్లు
**సేల్ డీడ్ నెం. 05/2005 ప్రకారం సరిహద్దులు:** తూర్పు: పల్లప్రోలు కృష్ణకుమారికి చెందిన భూమి, దక్షిణం: అల్లం సుబ్బయ్య భూమి, పశ్చిమం: పల్లప్రోలు కృష్ణకుమారికి చెందిన భూమి. ఉత్తరం: బీర్ల తిరుపతి రెడ్డి మరియు ఇతరుల భూమి, మళ్ళీ తూర్పున: భూమి అల్లం సుబ్బయ్యకు చెందినది, మళ్ళీ దక్షిణాన: సర్కార్ డొంకా, విస్తీర్ణం: ఎ. 3-00 సెంట్లు
**ఆస్తి 3:** ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, విజ్ఞాన్ కాలేజ్ సమీపాన, చేబ్రోలు గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న శ్రీమతి దుల్లిపాళ్ల సాయి లత భర్త శ్రీ రవి పంతంగికి చెందిన ఎ.3.88 సెంట్ల విస్తీర్ణము గల సేల్ డీడ్ నెం. 2951/2005 తేదీ 06.10.2005 & సేల్ డీడ్ నెం. 58/2005, 59/2005 తేది: 19.01.2005 ప్రకారం సర్వే నెం. 21/6 & 21/7లో భాగముగా ఉన్న వ్యవసాయేతర భూమి యావదాస్తి.
**సరిహద్దులు: సేల్ డీడ్ నెం. 2951/2005 ప్రకారం సరిహద్దులు.** తూర్పు : సూర్యదేవర శివనారాయణ భూమి, దక్షిణం: దుల్లిపాళ్ల సాయిలత భూమి, పశ్చిమం: దంట్ల చిన్నప్ప రెడ్డి భూమి. ఉత్తరం: దంట్ల చిన్నప్ప రెడ్డి భూమి, విస్తీర్ణం : ఎ. 1-00 సెంట్లు.
**సేల్ డీడ్ నంబర్ 58/2005 ప్రకారం సరిహద్దులు,** తూర్పు: సూర్యదేవర శివనారాయణ భూమి, దక్షిణం: పంతంగి రవి భూమి, పశ్చిమం: చల్లా సాంబి రెడ్డి మరియు ఇతరుల భూమి. ఉత్తరం : దంట్ల చిన్నప రెడ్డి భూమి, విస్తీర్ణం ఎ. 1-98 సెంట్లు.
**సేల్ డీడ్ నం. 59/2005 ప్రకారం సరిహద్దులు.** తూర్పు : బీర్ల సాంబ్రాజ్యమ్మ మరియు ఇతరుల భూమి, దక్షిణం : పంతంగి రవి భూమి, పశ్చిమం : చీరప్ప రెడ్డి వెంకట రెడ్డి భూమి. ఉత్తరం : దంట్ల చిన్నప రెడ్డి భూమి, విస్తీర్ణం : ఎ. 0-90 సెంట్లు.
**బకాయి మొత్తం: 20-06-2025 నాటికి రూ. 3,98,70,656/- (రూపాయలు మూడు కోట్ల తొంభై ఎనిమిది లక్షల డెబ్బై వేల ఆరు వందల యాభై ఆరు మాత్రమే)**
తేదీ : 20-06-2025, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాచారం, జూన్21 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో నిర్మించిన సమావేశపు ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ - హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కుల సంఘాలకు, కాలనీ సంక్షేమ సంఘాలకు సమావేశాలు నిర్వహించేందుకు చాలా ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేవల్ రెడ్డి నగర్ కాలనీలో 14 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు, 9.25 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**అల్వాల్, జూన్ 21 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి,అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి వెంకటాపురం కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్ గార్లతో కలిసి అందజేశారు. అల్వాల్ డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు వరుసగా మాల ప్రకాష్ వినయ్ 15500, జీఎన్ ప్రసాద్ 18,500, ముత్యాలమ్మ 25,500, వెంకటేష్ 19500, వెంకటాపురం డివిజన్ కు చెందిన లబ్ధిదారులు వెంకటరమణ 31,500, ఈ యొక్క కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శరణ గిరి, యాదగిరి, మోసిన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అధికార లేమితో అరచాక చర్యలు !

అధికారంల లేకపోతే ఎంతగా తెగిస్తారనడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విపక్షాలే నిదర్శనం. ఎపిలో అయితే జగన్ తన విధ్వంసక రాజకీయాన్ని మరోమారు ప్రయో గిస్తున్నారు. పల్నాడు పర్యటనలో ఆయన చేసిన హంగా మా ఇద్దరి ప్రాణాలు తీసింది. చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లే క్రమంలో ఇంత హంగామా అవసరమా అన్నదే సామాన్యుల ప్రశ్న. పరామార్శలకు వెళుతున్నారా లేక...రాజకీయ హంగామాకా అన్నది జగన్ జవాబిచ్చుకోవాలి. జగన్ అధికారంలో ఉండగా ప్యాలెస్ దిగిరాలేదు. సామాన్యుల గోడు పట్టించుకో లేదు. అమరావతి రైతుల ఆందో ళనలు వినలేదు. చనిపోయిన వారి గురించి ఆలోచించలేదు. ఇలాంటి మనస్తత్వం ఉన్న జగన్ కేవలం రాజకీయ అధికారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగించారు. తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్న తీరు దారుణంగా ఉంటోంది. తమ పాలనా కాలంలో స్వర్గాన్ఇన భువికిదించామన్న లెవల్లో వీరు ప్రాచరం చేసుకుంటున్నారు. అధికా రంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురిం చి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలద న్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. నిజానికి విమర్శలకు కూడా హద్దులు ఉంలాలి. రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తంవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు.చేతిలో పత్రికలు, బాకా ఛానలల్లు ఉన్నాయన్న ధైర్యంతో ఏదిపడితే అదే వార్తలుగా మలుస్తున్నారు. ప్రజలసమస్యలు పక్కకు పోయాయి. వారి బాకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా .. తమపాల నా కాలంలోని గత పాపాలను ప్రజలు మరచి పోవాల న్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శ లతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగా ణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారం లో ఆరితేరారు. తెలంగాణలో ఇప్పుడు కవిత కూడా బలయుదేరారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన సమ యంలో గుర్తుకు రాని సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తున్నాయి. బిసిలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు, పూలే విగ్రహాలు అన్నీ కవిత నోటి నుంచి తన్నుకు వస్తు న్నాయి. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొం త ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబును, రేవంత్‌ను అడ్డగోలుగా దోచు కుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికార మంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్న విషయాన్ని ప్రజలు ఇంకా మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను, ఖజానాను కొల్ల గొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. ఇరు రాష్ట్రాలను అప్పుల్లో ముంచేశారు. మరో పదేళ్లయినా కోలుకోలేని విధంగా కుప్ప చేసి వెళ్లారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. ఇసుక, మట్టి మాఫజయాలతో పాటు భూకబ్జాలు చెప్పనక్కరలేదు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ.. గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్న తీరుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అయ్యో జర్నలిస్టులంటూ రాగాలు తీస్తున్నారు. జర్నలిస్టులను అంటరాని వారిగా చూసిన ఘనత ఈ ఇద్దరు నాయకులకే చెల్లింది. తెలంగాణలో పదేళ్లపాటు జర్నలిస్టులు అనుభవించిన క్షోభ అంతా ఇంతా కాదు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజారి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం ప్రజలను కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిన కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. ఎపిలో జగన్‌దీ అదే పరిస్థితి. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. తెలంగాణలో మూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతు బంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్ర మంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. ఈ ఫార్ములా రేసులో అప్పనంగా డబ్బులు దాటిస్తే కేసు పెట్టరాదు. పార్టీల ముసుగులో రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేమీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం శోచనీయం.

### పూనా హత్యలు -స్వాతంత్ర్య విప్లవానికి

## నాంది పలికిన తొలి త్యాగ గాధలు

1897 జూన్ 22... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ఘట్టం కాదు, గుండెకు గుబులుతో తాకే జ్ఞాపకం. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులైన డబ్ల్యూ.సి.రాండ్, ఆయెర్స్ట్ హత్యలకు గురైన ఈ రోజు, భారత యువత బ్రిటిష్ పాలనపై సాయుధ నిరసనగా తొలి మంటలను రగిలించిన రోజు. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులు డబ్ల్యూ.సి. రాండ్, ఆయెర్స్ట్ హత్యకు గురైన ఈ సంఘటన, బ్రిటిష్ పాలనపై భారతీయుల అసహనానికి, అణచివేతకు వ్యతిరేకంగా రాజుకున్న అగ్నిపర్వతానికి ప్రతీక. ఈ హత్యల వెనుక ఉన్నవారు ఛాపేకర్ సోదరులు దామోదర్ హరి, వాసుదేవ హరి, బాలకృష్ణ హరి–మరియు మహాదేవ్ వినాయక్ రనడే. వీరిని భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి విప్లవ కారులుగా చరిత్ర గుర్తిస్తుంది. 1857 తిరుగుబాటు తర్వాత భారతదేశంలో తీవ్రవాద జాతీయవాదం యొక్క మొదటి కేసు ఇది. 19వ శతాబ్దాంతంలో మహారాష్ట్రను ప్లేగు మహమ్మారి పట్టి కుదిపేసింది. ప్రజల మధ్య అపోహలు, అవిశ్వాసం వ్యాపించిన సమయంలో, ప్రజలకు ప్రగాఢంగా తోడుగా నిలవాల్సిన బ్రిటిష్ పాలకులు, దయా ధర్మాలు మరిచి దురాశ, దురాగ్రహాలకు లోనయ్యారు. ప్లేగు నివారణ పేరుతో పూణే నగరంలో స్పెషల్ ప్లేగ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషనర్ డబ్ల్యూ.సి. రాండ్ ఆదేశాలపై బ్రిటిష్ సైనికులు స్థానికుల ఇళ్లలో బలవంతంగా చొరబడడం, మహిళల గౌరవాన్ని త్రోసిపుచ్చేలా ప్రవర్తించడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి దుష్కృత్యాలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితులు ప్రజలలో తీవ్ర అసహనాన్ని కలిగించగా, యువతలో ప్రత్యక్షంగా ప్రతీకారం తీర్చుకోవాలనే భావన చెలరేగింది. దామోదర్ హరి చాపేకర్ చిన్ననాటి నుంచే దేశభక్తితో పెరిగారు. దేశీయ సాంస్కృతిక సంస్థలైన వంగమయ సేవా సమితి వంటి ఉద్యమాల ద్వారా యువతను ఉత్తేజితం చేశారు. వాసుదేవ్, బాలకృష్ణ చాపేకర్ సోదరులు కూడా ఆయుధాల వినియోగంలో ప్రావీణ్యం సంపాదించారు. బ్రిటిష్ అధికారుల దురాచారాన్ని సహించలేని స్థితికి చేరుకున్న వీరు, రాండ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మహాదేవ్ వినాయక్ రనడే అనే యువకుడు కూడా ఈ కుట్రలో వారితో సహకరించాడు. 1897 జూన్ 22న రాణి విక్టోరియా వజ్రోత్సవాల సందర్భంగా డబ్ల్యూ.సి. రాండ్ బగ్గీపై నగరానికి బయలుదేరిన సమయంలో ఛాపేకర్ సోదరులు ఆయన్ను వెంబడించి కాల్పులు జరిపారు. రాండ్ అక్కడికక్కడే మరణించగా, ఆయెర్స్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇది భారత స్వాతంత్ర్య పోరాటంలో 'పథకబద్ధమైన తొలిసారిగా జరిపిన హత్య'గా చరిత్రలో నిలిచింది. ఈ సంఘటన తర్వాత పూణేలో కలకలం రేగింది. బ్రిటిష్ ప్రభుత్వం విచారణ చేపట్టి దామోదర్ హరిని అరెస్టు చేసింది. అతి కొద్ది కాలంలోనే వాసుదేవ్, బాలకృష్ణ, రనడే కూడా పట్టుబడ్డారు. చాపేకర్ సోదరుల విచారణ రహస్యంగా కాకుండా బహిరంగంగా జరిగింది. వారు తమ నేరాన్ని దాగకుండా ధైర్యంగా అంగీకరించి, దేశ సేవే తమ ధ్యేయమని?గా ప్రకటించారు. వారి తీర్పు ప్రకారం దామోదర్ హరిని 1898 ఏప్రిల్ 18న, వాసుదేవ్ హరిని 1899 మే 8న, బాలకృష్ణ హరిని 1899 మే 12న ఉరితీశారు. మహాదేవ్ రనడేను కూడా అదే విధంగా ఉరితీశారు. ఈ కుట్రకు సహకరించినట్లు ఆరోపణలపై ఖండో విష్ణు సాథే అనే విద్యార్థికి పదేళ్ల కఠిన శిక్ష విధించారు. చాపేకర్ సోదరులు చేపట్టిన చర్యను హింసాత్మకంగా పేర్కొనటం సామాన్యంగా జరిగే ముద్రవేయడమే కాని, అది బ్రిటిష్ అధికారుల దుర్మార్గ పాలనకు ఎదురుదెబ్బగా, తలెత్తిన సమర శంఖారావంగా భావించాలి. వీరి త్యాగం తదుపరి తరం యువతలో దేశభక్తిని, తిరుగుబాటును రగిలించింది. వీరి ప్రేరణతోనే సావర్కర్, భగత్ సింగ్, నేతాజీ , రాజగురు వంటి అనేక మంది స్వాతంత్ర్య యోధులు తమ తమ మార్గాల్లో పోరాటం చేపట్టారు. చాపేకర్ సోదరుల సంఘటన ఆధారంగా 1979లో రూపొందిన ' జూన' అనే మరాఠీ చిత్రం వారి త్యాగగాధను ప్రజల ముందుకు తీసుకొచ్చింది. ఈ చిత్రంలో చారిత్రక ప్రామాణికతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి దేశభక్తిని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం జరిగింది. అలాగే 2017లో అదే పేరుతో మరో సినిమా రూపొందినది. చాపేకర్ సోదరుల విప్లవ చర్యలు దేశ స్వాతంత్ర్య చరిత్రకు తొలి సాయుధ పోరాటానికి నాంది పలికాయి. వారి ఆత్మత్యాగం భారతీయుల మది లోకి స్వేచ్ఛ పట్ల ఆకాంక్షను నాటింది. బ్రిటిష్ పాలనను ప్రతిపక్షించేందుకు జనహృదయాన్ని సిద్ధం చేసింది. మితిమీరిన రాజపాలనపై ప్రజాస్వామ్యాత్మక గళాన్ని కాదు, అవసరమైతే ఆయుధాన్ని కూడా ఎత్తాల్సిన పరిస్థితి అప్పటికి స్పష్టమైంది. వీరి త్యాగం చరిత్ర పుస్తకాల్లో చిన్న పేరుగా కనిపించవచ్చేమో గాని... భారతదేశ భవిష్యత్తును మలచిన తొలి ధైర్యవంతుల చారిత్రక చిరునామాగా శాశ్వతంగా నిలిచిపోతుంది. వారి అమరత తరం తరాలకు దేశభక్తికి మార్గసూచిగా నిలుస్తూనే ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్ 9440595494

# ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం

## ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు



టెహ్రాన్:ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించా ల్సిందిగా ఆదేశిం చారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపి యన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఇరాన్ ప్రతిఘటిస్తోంది. ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి.

### ఆందోళనకరంగా

# ఉద్యోగాల కల్పన

### కొత్తవారికి ఎదురుచూపు..ఉన్నవారి తొలగింపు - ఫీల్‌గుడ్ భావనలో ప్రధాని మోడీ



ముంబై: దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంత మాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై–సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. వివిధ సంస్థల్లో ఉద్యోగుల క్షీణత గణనీయంగా పెరుగతూ వచ్చింది. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చుకుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి. కానీ జీతాలు పెరిగే కొద్దీ కొత్తవారిని తీసుకుంటూ పాతవారిని తొలగిస్తున్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ అభివర్ణించారు. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. అంటూ ప్రధాని ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారు. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని గుర్తించడం లేదు.



## ఆషాఢ బోనాలకు రంగం సిద్ధం

### హైదరాబాద్‌లో ఇక సందడిగా జాతర

హైదరాబాద్:ఆషాడ జాతర వచ్చేస్తుంది. గోల్కొంబోనాలతో ఆషాఢ బోనాల జాతర ఆరంభం కానుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారే తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.

# పాత్రోచిత మాటల మాంత్రికుడు పాత్రో

తెలుగు చిత్ర సీమలో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భానుసారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అనుగుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్టపడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు. గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్బై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించుకున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయనగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీ నారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు. 125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (2013) (సంభాషణలు, శ్రీకాంత్ అడ్డాలతో కలిసి), 9 నెలలు (2001), నిర్ణయం (1991) (సంభాషణలు, పాటలు), సీతా రామయ్య గారి మనవరాలు (1991), రుద్రవీణ (1988), గౌతమి (1987), తలంబ్రాలు (1986), ప్రేమించు పెళ్ళాడు (1985), మయూరి (1984), మనిషికో చరిత్ర (1984), గుప్పెడు మనసు (1979) (సంభాషణలు), ఇది కథ కాదు (1979), మరో చరిత్ర (1978), అత్తవారిల్లు (1976) తదితర చిత్రాలకు పనిచేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొంది, గణేష్ 69 ఏళ్ళ వయసులో 2015, జనవరి 5న తెలుగు సినిమా పుస్తకంలో చెరగని సంతకం చేసి కన్నుమూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
- 9440595494

## రైతులకు శుభ సూచకం ఆరుద్ర పురుగు - ఎరువుల వాడకంతో కనుమరుగు

దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా, తమకు శుభ సూచకంగా రైతులు భావించే, ఆరుద్ర పురుగులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి.. ఆరుద్ర నక్షత్రములలో ఆరవది. రాశి చక్రములలో, "ఆరుద్ర" నక్షత్రం యొక్క నాలుగు పాదములు, "మిధున (జెమిని) రాశికి చెందు తాయి. వ్యవసాయ పనులు ప్రారంభించ దానికి, "ఆరుద్ర కార్తె" అనుకూలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. ఇది మొఖమల్ బట్టను చుట్టుకున్నట్లుగా ఉండి, ఎర్రగా బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఏడాదికి ఒకసారి మాత్రమే ప్రత్యక్షమౌతుంది. "ఇట్టే వచ్చి, అట్టే మాయమౌతావు, ఆరుద్ర పురుగుకు మల్లే." అని తెలుగు నాట, ఒక జాతీయము మిగుల ప్రాచుర్యములో ఉంది. ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల "పట్టు పురుగు" అనీ, "చందమామ పురుగు " అనీ, "లేడీ బర్డ్" అనీ, "ఇంద్రగోప పురుగు" అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లను కలిగి ఉన్న ఈ పురుగు చూడటానికి అరంగుళం సైజులో ఉండి, ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే – అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కొన్నిచోట్ల ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో, విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్స రం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ, రైతన్నలు వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- విశాఖ యోగాంధ్ర సూపర్ హిట్
- స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం
- ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి

**విశాఖపట్టణం, జూన్21(నినాదం న్యూస్):** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది.



ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు.

ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు.

గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## జేబులు నింపుకోవడానికే.. బనకచర్ల ప్రాజెక్ట్

- ముందు పోలవరం పూర్తి చేసి చూపండి
- మాజీ ఎంపి హర్షకుమార్ సంచలన వ్యాఖ్యలు



**అమలాపురం, జూన్21 (నినాదం న్యూస్):** పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలమధ్య వివాదం నడుస్తోంది.. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. ఏపీ ఎలా ఈ ప్రాజెక్టు నిర్మిస్తుందని తెలంగాణ సర్కార్ ప్రశ్నిస్తోంది.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అయితే, అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ బనకచర్లపై సంచలన ఆరోపణలు చేశారు.. జేబులు నింపుకోవడానికే 81 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు. ముందు పోలవరం పూర్తి చేయకుండా.. బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు అంటూ ప్రశ్నించారు. మరోవైపు, రాజధాని అమరావతిలో 90 శాతం భూములు ఖాళీగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విధానాలు సరిగా లేవని విమర్శించారు. యోగా డే పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాపత్రయ పడుతున్నారని ఆరోపించారు అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్.

## జగన్‌కు వస్తున్న ఆదరణతో చంద్రబాబుకు భయం

- రైతులను పట్టించుకోని బాబు: పెద్దిరెడ్డి



**చిత్తూరు, జూన్21 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఫైర్ అయ్యారు .. చిత్తూరులో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సతీమణిని కుటుంబ సమేతంగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు మనస్థత్వంతోనే మామిడి రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.. ఓ పక్క జిల్లా కలెక్టర్ నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తాం, పల్ప్ ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలు ఇవ్వాలని ఆదేశాలిచ్చినా.. ఫ్యాక్టరీ యజమానులు మాటవినడం లేదన్నారు. రైతులు మూడు రూపాయలకు ఇస్తామన్నా ఫ్యాక్టరీలు నిరాకరిస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో రైతు అన్నవాడు ఎవ్వరూ సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దిరెడ్డి.. ఇక, ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్ జగన్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని అన్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ ప్రజల్లోకి వస్తే.. వారి నుంచి వస్తున్న జనాదరణను చూసి సీఎం చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

## గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

- విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ



**విశాఖపట్టణం, జూన్21 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్ఠాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య



**విశాఖపట్టణం, జూన్21(నినాదం న్యూస్):** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## యోగా డేను సక్సెస్ కావడం ఆనందదాయకం

- కలెక్టర్ కృషిని అభినందించిన సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. యోగా డేను ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. యోగా డే నిర్వహణలో కలెక్టర్ కృషి, ప్రణాళిక అమలుకు సీఎం కితాబిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు కీలక పాత్ర పోషించారని, కూటమి నేతలు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఇవాళ విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలో 3,02,087 మంది పాల్గొన్నారని ప్రభుత్వం నిర్ధారించింది. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తంచేశారు. ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20రోజుల క్రితం వర్షం పడుతుందనే సమాచారంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతికత సాయంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ సాగర తీరంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సందర్భంగా వైజాగ్ సాగర తీరంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసగించారు. యోగా విశిష్టతపై మాట్లాడారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిందే ప్రధాన మంత్రి మోదీ అని.. ఆయన కృషి వల్లే ఈ రోజు 130 దేశాలు యోగా డే నిర్వహిస్తున్నాయని అన్నారు. హిస్టరీ రాయాలన్న..ఏ రికార్డు బ్రేక్ చేయాలన్న మోదీకే సాధ్యమంటూ ప్రధానిపై ప్రశంసల జల్లు కురిపించారు.

## యోగాంధ్రతో రికార్డు సృష్టించిన విశాఖ

- చంద్రబాబు, లోకేశ్ కృషి మరువలేనిది
- ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా చేశారు
- రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ వేదికగా యోగాంధ్ర అరుదైన రికార్డును సొంతం చేసుకుందని హర్షం వ్యక్తంచేశారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు చూసిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎనలేని కృషి చేశారని కొనియడారు. ఒక్క విశాఖలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 కోట్ల మంది పైగా ప్రజలు యోగాసనాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని తెలిపారు. విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో శనివారం తెల్లవారుజామునే యోగాలో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంపీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదని అన్నారు. విశాఖపట్నం వేదికగా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డ్ సాధించటం దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ప్రజలు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్రలో పాల్గొన్నారని తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎంపీ ప్రణవ్ గోపాల్ అన్నారు. అందుకు ప్రజలు తమవంతు సహకారం యోగాలో పాల్గొని అందించారని చెప్పారు. యోగాంధ్రతో ప్రపంచం అంతా విశాఖపట్నం వైపు చూసిందని వెల్లడించారు. యోగాంధ్రతో విశాఖపట్నం ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్రని విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు, అధికారులకు ఎంపీ ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముంబై హైవేపై ప్రమాదాల నివారణ

- ప్రమాద ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఆనం




**నెల్లూరు, జూన్21(నినాదం న్యూస్):** జిల్లాలోని ఆత్మకూరు సమీపంలో ముంబాయి హైవేపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు క్షతగాత్రులుగా నిలిచింది. ఆ ప్రాంతాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణ పట్నం పోర్టు - ముంబాయి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. అధికారులతో స్వయంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర అధికారులతో కలిసి చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.2004 జూన్ నాటికి ఏడాది కాలంలో 22 ప్రమాదాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన చర్యల వల్ల ఈ ఏడాది జూన్ నాటికి 10 ప్రమాదాలు జరిగాయని... ప్రమాదాలని పూర్తిగా నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు సర్కిల్‌లో నాలుగు పోలీస్‌స్టేషన్‌ల కింద 2024లో 68 ప్రమాదాల్లో 37 మంది మృతిచెందారని.. ఈ ఏడాది 27 ప్రమాదాల్లో 16 మంది చనిపోయారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలో సాధ్యమైందన్నారు. భవిష్యత్తుతరాలకి ఆరోగ్య ఏపీని అందించే అవకాశం కలిగిందని అన్నారు. ఆదాయం లేని ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి నెలకు రూ.10వేలు చొప్పున 5600 ఆలయాలకు ఇస్తున్నామన్నారు. మరిన్ని ఆలయాలను ఈ జాబితాలో చేరుస్తున్నామని... 481 ఆలయాలకు కూడా ఇస్తున్నామని చెప్పారు. అర్చకులకు గతంలో రూ.10 వేలు సంభావనని రూ.15వేలుకు పెంచామన్నారు. ఆలయాల కమిటీలు వేయడానికి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలలోపు ఆదాయం ఉన్న వాటిని గుర్తించామన్నారు. కమిటీలో బ్రాహ్మణులు, నాయుబ్రాహ్మణలు ఉంటారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. 600 మంది వేద పండితులకు నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ప్రధానమైన 21 ఆలయాల్లో నిత్య అన్నప్రసాదం కొనసాగుతుందని మంత్రి ఆనం రామనారాయాన రెడ్డి స్పష్టం చేశారు.

## మోడీ మెప్పు కోసం ఇంత దిగజారుడు తనమా.?


- రాష్ట్ర ప్రభుత్వంపై షర్మిల సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** విశాఖ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'కూటమి ప్రభుత్వానికి పైత్యం పరాకాష్టకు చేరింది. యోగాంధ్ర గిన్నిస్ రికార్డుల కోసం పసి బిడ్డలను అవస్థలు పెడతారా? తిండి తిప్పలు లేకుండా కడుపులు మార్చుతారా? వేలమంది బిడ్డలను రూముల్లో వేసి కుక్కుతారా? వాళ్లను పిల్లలు అనుకున్నారా.. గొర్రెలనుకున్నారా? ఆ బిడ్డలు గిరిజన బిడ్డలనే కదా ఈ ప్రభుత్వానికి చిన్నచూపు. ఏం చేసినా నోరు మెదపరనే కదా ఈ నిర్లక్ష్యం. మోడీ మెప్పు కోసం ఇంత దిగజారుడు తనమా?. కూటమి ప్రభుత్వానికి ఇది నిజంగా సిగ్గుచేటు. గిన్నిస్ రికార్డ్ యోగాంధ్రకు కాదు.. 27 వేల మంది గిరిజన విద్యార్థులకు ఆకలి కేకలు పెట్టించినందుకు ఇవ్వాలి. ఇక హంతకులు శ్రీరంగ నీతులు చెప్తే ఎలా ఉంటుందో ఇవాళ మోడీని చూస్తే అర్థమవుతుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాణం తీస్తూ, కార్మికుల పొట్ట కొడుతూ, మానసిక క్షోభకు గురి చేస్తూ, ఆరోగ్యం కోసం యోగా చేయమని అదే విశాఖలో మోడీ చెప్పడం విడ్డూరం. 6 నెలల్లో 2 సార్లు విశాఖలో పర్యటించిన మోడీకి స్టీల్ ప్లాంట్ సమస్య కనిపించదు. కార్మికుల ఆవేదన వినిపించదు. ఆదుకుంటామని, ప్రైవేటీకరణ లేదని చెప్పే దమ్ము బీజేపీకి లేదు. విభజన హామీలపై ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండిపోతుంటే, రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.300 కోట్లు ఖర్చు పెట్టి యోగాంధ్ర చేయమని ఎవరడిగారు?



చేసిన మోసాలు చాలవన్నట్లు ఏ మొహం పెటుకొని మోడీ రాష్ట్రానికి వచ్చారు? విభజన హామీలు ఏమయ్యాయి? తిరుపతి వేదికగా హామీలు ఇచ్చి పదేళ్లు దాటింది. ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు. ఢిల్లీని తలదన్నే రాజధాని అన్నారు. పోలవరం నిర్మించే బాధ్యత నాదే అంటూ గొప్పలు చెప్పారు. సైలెంట్‌గా హోదా అటకెక్కించారు. ఎత్తు తగ్గించి పోలవరం ప్రాజెక్ట్‌ను ముంచారు. రాజధానికి రూ.15 వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ లేదు. ఇండస్ట్రియల్ కారిడార్లు కట్టనేలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే విభజన హామీలపై మోడీ మోసాలు రాస్తే రామాయణం.. వింటే మహాభారతం. సక్రమ, అక్రమ పొత్తులు, దత్తపుత్రుల అండదండలు ఉన్నంత కాలం రాష్ట్రంలో మోడీ ఆడింది ఆట.. పాడింది పాట' అని ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల సంచలన ట్వీట్ పెట్టారు.

## 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ



**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ సభ సోమవారం జరగనుంది. సుపరిపాలన.. తొలి అడుగు పేరుతో సభ నిర్వహించనున్నది ఏపీ ప్రభుత్వం. ఏపీ సచివాలయం వెనక ప్రాంతంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు.. భవిష్యత్తు కార్యాచరణ.. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ వివరించనున్నారు. ప్రభుత్వం ప్రాధాన్యాలు.. పి 4పై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉండనుంది. ఎమ్మెల్యేలు మంత్రులు మొదటి వార్షికోత్సవ సభలో పాల్గొననున్నారు. ఈ నెల 12 న జరగాల్సిన కూటమి మొదటి వార్షికోత్సవ సభ అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో వాయిదా పడింది.

## కడప కమిషనర్‌కు మేయర్ షోకాజ్ నోటీసు

**కడప, జూన్21(నినాదం న్యూస్):** కడప మున్సిపల్ కమిషనర్ సహా ఏడుగురు ఉద్యోగులకు మేయర్ సురేశ్ బాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విధులు సరిగా నిర్వహించలేదని, వారంలో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. శుక్రవారం మేయర్ అధ్యక్షతన కడప కార్పొరేషన్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఈ ఏడుగురు ఉద్యోగులు హాజరుకాలేదు. దీంతో మేయర్ సురేశ్ బాబు వారికి షోకాజ్ నోటీసులు పంపారు. సమావేశానికి ఎందుకు రాలేదో సరైనా వివరణ ఇవ్వాలని తెలిపారు.

## విశ్వవ్యాప్తంగా ఏపీ పేరు..

- నెల కష్టపడ్డామంటూ మంత్రి డోలా సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** విశాఖలో ఈ రోజు 'యోగా డే' నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డు సాధించింది. ఈ నేపథ్యంలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుతో యోగా డేలో ప్రజలు భారీగా పాల్గొన్నారని, వారందరికి తాను కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. 'యోగా డే'ను విజయవంతం చేసేందుకు నెల రోజు పాటు అధికారులతో పాటు కూటమి నేతలు చాలా కష్టపడ్డారని తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం, సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అరుదైన రికార్డును సాధించిందని చెప్పారు. గిన్నిస్ రికార్డు రికార్డుతో ఏపీ పేరును విశ్వవ్యాప్తం చేశారని మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి ప్రశంసలు కురిపించారు. కాగా విశాఖలో యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతో పాటు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. దాదాపు 5 లక్షల మందితో ఈ యోగా డేలో పాల్గొన్నారు. దీంతో ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డు సాధించింది. ఈ మేరకు మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. యోగా డేకు కూటమి నేతలు చేసిన కృషిని గుర్తు తెచ్చుకుంటూ ప్రశంసలు కురిపించారు.

## నేడు తమిళనాడులో పవన్ కళ్యాణ్ పర్యటన

**అమరావతి, జూన్21(నినాదం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రేపు తమిళనాడులో పర్యటించనున్నారు. మధురై జిల్లాలోని మురుగన్ సదస్సుకు పవన్ హాజరుకానున్నారు. ఈ సదస్సుకు లక్షలాది మంది సుబ్రమణ్యస్వామి భక్తులు విచ్చేయనున్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సైతం హాజరుకానున్నారు. ఇదిలా ఉంటే పవన్ కల్యాణ్, యెగి ఆదిత్యానాథ్ ఈ సదస్సులో పాల్గొనడంపై డీఎంకే విమర్శలు కురిపిస్తోంది. మురుగన్ సదస్సు ఓ భక్తి కార్యక్రమం అని అలాంటి కార్యక్రమానికి రాష్ట్రంతో సంబంధం లేదని నేతలను ఆహ్వానించడం ఏంటని ప్రశ్నిస్తోంది. కుల, మత, భాష రాజకీయాలు చేసేందుకే పవన్ కల్యాణ్ యోగిని ఆహ్వానించారని విమర్శిస్తోంది. అసలు పవన్ కల్యాణ్‌కు తమిళనాడుతో సంబంధం ఏంటని ప్రశ్నిస్తోంది. ఆ ఇద్దరినీ ఆహ్వానించడం వెనుక బీజేపీ ఉద్దేశ్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేస్తోంది.

## యోగా జీవితంలో భాగస్వామ్యం కావాలి

• పోలీసు కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : నిజామాబాద్ నగరంలోని ఆర్యూర్ రోడ్ లో గల శ్రీరామ గార్డెన్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయుష్ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మన జీవితంలో ఒక భాగంగా యోగా ఉండాలని ఆయన సూచించారు శరీరక మానసిక ఆధ్యాత్మిక సమతుల్యతకు దోహదపడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. యోగా అనేది శరీర దృఢత్వానికి మనసు ప్రశాంతతకు చాలా ఉపయోగకరమైన దాని సూచించారు. యువత డ్రగ్స్ వాడకం తగ్గించాలని తెలియజేశారు. జూన్ 26వ తారీఖున "" అంటీ డ్రగ్స్ డే " రావడం అదే నెలలో 21వ తారీఖున యోగా రావడం మంచిదని అన్నారు. అనంతరం వివిధ రకాల యోగ ఆసనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి ,అదనపు పోలీస్ కమిషనర్ (ఎ.ఆర్) రాంచందర్ రావ్, నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,జిల్లా వ్యాప్తంగా గల యువజన సంఘాలు వారు, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, క్రీడాకారులు, యోగా గురువులు, సంగీత, డాక్టర్ తిరుపతిరావు, గంగాధర్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం

• ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ
• యోగాతో ఆయుష్షును పెంచుకోవచ్చు
• ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






మణుగూరు, జూన్ 21 (నినాదం న్యూస్): ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో అంబేద్కర్ సెంటర్ వద్ద యోగా కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. యోగా కార్యక్రమానికి విద్యార్థులు యువకులు ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తులో తరలివచ్చారు. యోగ గురువు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. యోగ ఆసనం అనేది మనిషి ఆరోగ్యాన్ని ఆయుష్ ని పెంచే అవకాశం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. యోగ ఆసనంతో ముఖ్యంగా యువకులు సమర్థవంతంగా పనిచేసేందుకు శక్తిని కూడా ఇస్తుందని ఆయన అన్నారు. యోగ ఆసనం మారుతున్న యుగములో యువత ఎంతో ఒత్తిడికి గురై దుర్భల జీవితాన్ని జీవించాల్సి వస్తుందని ఆయన అన్నారు. విద్య ఉద్యోగము పోటీలు డిజిటల్ లైఫ్ సామాజిక ఒత్తిళ్ళ మధ్య మానసిక శారీరక ప్రశాంతత కోల్పోవడం జరుగుతుందని ఆయన అన్నారు. యువకులు జీవన విధానంలో ఏర్పడిన భావోద్వేకాలు ఎలా తొలగించుకోవాలి అని తెలియని స్థితిలో ఇబ్బందులు పడుతూ ఉంటారని దీనికి దివ్య ఔషధం యోగ ఆసనమేనని ఆయన అన్నారు. అనంతరం యోగా గురువు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి దై నందన జీవనంలో శ్వాస తీసుకోవడం వదలడం అంటే దీర్ఘాయుష్షుగా వంటివి యోగ వల్ల వస్తుందని ఆయన అన్నారు. నేటి సమాజంలో యోగాన్ని చాలామంది ప్రజలు నిర్లక్ష్యం చేయటం వల్ల అనేక వ్యాధులకు గురవడం జరుగుతుందని ఆయన అన్నారు. యోగ అనేది అదొక ఆసనం అది కేవలం శ్వాసతో అనుసంధానమై ఉంటుందని కొన్ని రోజులు క్రమం తప్పకుండా చేస్తే తినే ఆహారము నిద్ర సమయం కూడా క్రమబద్ధీకరణ అవుతుందని ఆయన అన్నారు. యోగ ఆసనాల వలన గుండె రక్త ప్రసరణ షుగర్ వ్యాధులు గుండె వ్యాధులు అరికట్టే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. శ్వాస ప్రక్రియలో యోగా ద్వారా మెరుగుపడి గుండె వ్యాధులను కూడా నిరోధిస్తుందని రక్త ప్రసరణ సులువుగా జరుగుతుందని ఆయన అన్నారు. యోగ ఆసనం నేటి సమాజానికి అతిపెద్ద దివ్య ఔషధం అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక డిఎస్పి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ.... నేటి యువత యోగ ఆసనాలపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతినిత్యం యోగా ఆసనాల్లో పాల్గొనే యువత చాలా పరిపుష్టిగా ఆరోగ్యంగా శారీరక దృఢత్వం కలిగి ఉంటారని వారే పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగాలకి అర్హులుగా ఎన్నికవుతున్నారని ఆయన అన్నారు. యోగ ఆసనాలు వలన శరీరం బలపరుస్తాయని రక్త ప్రచురణమెరుగుపడి హార్మోన్లు సమ కూలికంగా ఏర్పడుతుందని ఆయన అన్నారు. దీనివలన ఏకాగ్రత పెరుగుతుందని చదువుల్లో ఉద్యోగ జీవితంలో మెరుగైన ఫలితాలు ఇస్తుందని ఆయన అన్నారు. యోగాసనం వల్ల శ్వాసక్రియ ప్రాణవాయువల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని చిరాకు ఒత్తిడి శారీరక శ్రమ నుంచి కూడా మనిషి ఆయుష్షుని పెంచుకోవచ్చని ఆయన అన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి బస్సు డిపో వరకు యూకే రన్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో మండలంలో ప్రభుత్వ అధికారులు అన్ని శాఖల సిబ్బంది కాలేజీ విద్యార్థులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ ఎంపీడీవో శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు స్థానిక సీఐ రవిబాబు ఎస్ఐ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఒత్తిడిని అధిగమించొచ్చు

• యోగా డేలో పాల్గొన్న ఏసిపి మస్తాన్ అలీ




నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా ఉండవచ్చని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల మెడికవర్ హాస్పిటల్స్ ఓపి విభాగం వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఉదయం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ వారు దైనందిన జీవితంలో యోగ ప్రాముఖ్యత గురించి తెలియపరిచేందుకు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మనిషి ఆరోగ్య పరిరక్షణకు అవగాహన కలిగించే దిశగా కృషి చేయడం ఎంతో అభినందనీయమన్నారు.. ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి ఈ యోగా ఎంతో తమ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవాలని తెలియపరిచారు.. అనంతరం మెడికల్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ వారిస్ అలీ మాట్లాడుతూ యోగా అనేది మన భారతీయ సంస్కృతిలో పురాతనమైందని వారు పేర్కొన్నారు.. యోగా చేయడం ద్వారా శరీరము మనసును ఆలోచన విధానాన్ని నియంత్రిస్తుందని తెలిపారు.. నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం శ్రేయస్సు ఎంతో లబ్ధి చేకూరుతుందని వారు చెప్పారు..కేవలం ఓ వ్యాయామం కాదు. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ యోగా చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టుకోవచ్చన్నారు. యోగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య ఉద్దేశం. యోగా శారీరక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అదే సమయంలో మానసిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మనస్సులో ఒత్తిడి లేకుండా చేస్తుంది. రోజంతా చురుకుగా ఉంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ఇంటర్వెంషనల్ కార్డిలోజిస్ట్ డాక్టర్ సందిప్ రావు, పల్మానాలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్ , డాక్టర్ యజ్ఞ, సెంటర్ హెడ్ స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

• బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్ రెడ్డి




నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్లు, ఫర్నిచర్, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా యువమోర్చ జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల దందా, స్కాలర్‌షిప్ విడుదలలో నిర్లక్ష్యం వంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు డొనేషన్ పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నందున వాటిపై చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. నిజామాబాదు జిల్లాలో అనుమతులు లేకుండ కొన్ని విద్య సంస్థలు తోక పేర్లు తగిలించి నడుస్తున్నాయన్నారు. కావున జిల్లా విద్యాశాఖాధికారి అటువంటి పాఠశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలి లేని యెడల పెద్ద ఎత్తున బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో డిఈవోకు, రాష్ట్ర ప్రభుత్వం వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదలు చేశారు. అనంతరం విద్యాశాఖ ఎడి నాగజ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్, పల్నాటి కార్తీక్, మండల అధ్యక్షులు సాయి కుమార్, సురేష్, ప్రశాంత్, విపుల్ రావు, మండలాల నాయకులు ,జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం,జూన్ 21 (నినాదం న్యూస్): యోగా ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు కాసిన ఆనంద ప్రసాద్ స్వాగతం పలక గా సభ అధ్యక్షులుగా వంజాకు లక్ష్మీనారాయణ రావు వ్యవహరించారు. ఖమ్మం నగరంలోని యోగా సంస్థల గురువులు మరియు ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ యోగా ద్వారా జబ్బులు తగ్గించుకోవడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చు అని అన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగా సెంటర్స్ ను ఒక వేదిక పైకి తీసుకువచ్చి ఖమ్మం యోగ ధ్యాన సమైక్యగా ఏర్పడటం అభినందనీయం అన్నారు. మరొక అతిథి నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ఆరోగ్య అందమైన ఖమ్మంగా తీర్చిదిద్దుదామని అన్నారు. ప్రతిరోజు యోగా ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యంగా ప్రతి ఒక్కరూ ఉండాలని కోరారు. ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ కె వై రామచంద్ర ప్రసంగిస్తూ ఖమ్మం నగరంలో యోగాన్ని 40 ఏళ్ళ క్రితం వర్తక సంఘంలోపరిచయం చేసిన వారిని గత 30 సంవత్సరాల నుండి సిద్ధార్థ యోగ విద్యాలయాన్ని స్థాపించి ఈ స్థాయికి రావడానికి ఖమ్మం ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి డాక్టర్ పద్మావతి , జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సునీల్ రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు ప్రోటో కాల్ యోగా కార్యక్రమాన్ని వర్తక సంఘం పతాంజలి సెంటర్ నిర్వాహకులు డిసిహెచ్ నాగేశ్వరరావు నిర్వహించారు. ఖమ్మం నగరంలోని వివిధ యోగా సెంటర్స్ నిర్వాహకులు యోగ పాటలతో భంగిమలను ప్రదర్శించి నారు. నగరంలోని గురువులందరిని మరియు స్పాన్సర్స్ లను మెమొంటోలు, శాలువలతో సత్కరించారు. నేచురోపతి డాక్టర్ కనకమహాలక్ష్మి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది

## తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసేది యోగా

• అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగా అని, యోగా మన ప్రాచీన సాంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతిని నేటి తరానికి అందించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నిజామాబాద్ , పతంజలి వారు వేరువేరుగా శ్రీరామ గార్డెన్, మున్నూరుకాపు కల్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం రోజువారీ దినచర్యలో యోగాను జోడించుకోవాలని పిలుపునిచ్చారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం 11సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతా యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాలలో భారీ యోగ ప్రదర్శన లు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ఆరోగ్య భద్రతా విషయంలో ప్రాచీనమైన యోగను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. 2014 మన భారత ప్రధానమంత్రి మోడీ కృషి ఫలితంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. 2015 న్యూఢిల్లీలో మొట్టమొదటిసారిగా జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకొని రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన విషయాన్నీ గుర్తు చేసారు. యోగా యొక్క మూలకర్త, సృష్టికర్తగా ఆ పరమశివున్ని చెప్పవొచ్చని మునులు, ఋషులు కాలం నుండి దాదాపు 5 వేల సంవత్సరాలనుండి యోగ అనేది మన దేశంలో ఆచరిస్తూ వస్తున్నామన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి యోగ ఒక సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. ఇందూర్ జిల్లాను కూడా యోగ ప్రదర్శనలో మొదటి స్థానంలో రికార్డ్ సాధించే విదంగా అందరం కృషి చేయాలనీ సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, పలువులు ప్రముఖులతో కలిసి యోగా ఆసనాలు వేశారు.

## కార్పొరేట్ కంపెనీలకు ఏజెంటుగా మోడీ ప్రభుత్వం

• టీయూసిఐ జాతీయ అధ్యక్షులు అమ్రిష్ పటేల్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అధిపతులు అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తూ, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయని టీయూసిఐ జాతీయ అధ్యక్షులు అమ్రిష్ పటేల్ ఆరోపించారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసిఐ) రాష్ట్ర మహాసభల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు వేలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరిపారు. ఈ సభకు టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన టియుసిఐ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అమ్రిష్ పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతున్నారన్నారు. విమానాలు, విమానాశ్రయాలు, నౌకలు, నౌకాశ్రయాలు, రైల్లు రైల్వేస్టేషన్లు అన్ని ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. అందుకే తరచూ రైళ్ల ప్రమాదాలు, విమాన ప్రమాదాలు, ఓడల్లో మాదకద్రవ్యాల రవాణా ఘటనలు జరుగుతున్నాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి, పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికోద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఇతర కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు, కనీస పెన్షన్ 9 వేలు అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత, అసంఘటిత కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ ఎస్ఎల్ పద్మ ఎం.హన్మేష్ సహాయ కార్యదర్శి కే.రాజన్న, జీ.రామయ్య, సి.వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ రాష్ట్ర నాయకులు వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న మల్లేష్, యాకూబ్ షావలి, వెంకట్ రెడ్డి, అశోక్, సాంబశివుడు, కిరణ్, ప్రసాద్, హనుమంతు, రాజు, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్తదానం




ఖమ్మం,జూన్ 21(నినాదం న్యూస్ ): ఖమ్మం నగరం లోని అటవీశాఖ కార్యాలయంలో ఐ.ఎఫ్.ఎస్. సిద్ధార్థ విక్రం సింగ్ ఆధ్వర్యంలో ' ఫారెస్ట్ లాస్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు.ప్రపంచంలో ప్రతి దానికి ప్రత్యామ్నాయం వుంది ఒక్క రక్తానికి తప్ప. మనిషి బ్రతకడానికి ప్రాణవాయువు (ఆక్సిజన్) ఎంత అవసరమో రక్తం కూడా అంతే అవసరం. రక్తం, శరీరంలోని ప్రతి కణంతో అనుక్షణం అనుసంధానమై ఉండే కీలక ద్రవం. జీవులన్నీ రక్తం మీదనే ఆధారపడి జీవిస్తాయి. శరీరంలోని అన్ని అవయవాలకు ప్రాణవాయువుతో సహా అవసరమైన పోషకాలను రవాణా చేయటంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. మన శరీరంలో నాలుగున్నర నుంచి ఐదున్నర లీటర్ల వరకు రక్తం ఉంటుంది. ఇది శరీర సాధారణ బరువులో 7 శాతం.ప్రమాదాలకు గురైన వారికి, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు, సర్జరీలు చేయించుకునే వాళ్లకు, రక్తహీనత సమస్య వున్న వాళ్లకు రక్తం ఎక్కించవలసి వుంటుంది. మనిషి శరీరంలో మాత్రమే రక్తం ఉత్పన్నం అవుతుంది. ఆరోగ్యవంతులైన వ్యక్తులు 18-65 ఏళ్ల వయసువారు ఎవరైనా, ఎప్పుడైనా రక్తాన్ని దానం చేయవచ్చు.రక్తదానం చేయాలనుకునే వారు మంచి శరీర సామర్థ్యం కలిగి 45 కిలోల కన్నా ఎక్కువ బరువు వుండాలి . మనిషి సాటి మనిషికి ఇచ్చే వెలకట్టలేని బహుమతి రక్తం. దానివల్ల ప్రాణాలనే నిలబెట్టవచ్చు. ఒక్కరి ప్రాణమే కాదు, దాన్ని ఎర్రరక్తకణాలు, ప్లాస్మా తదితర భాగాలుగా విడగొట్టడం ద్వారా ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు. రక్తాన్ని మనం కృత్రిమంగా తయారుచేయలేము. ఎట్టి పరిస్థితుల్లోనూ మనుషులు స్వచ్ఛందంగా వారి శరీరం నుంచి దానం చేయవలసిందే. ఒక వ్యక్తి తన జీవిత కాలం మొత్తం దాదాపు 168 సార్లు రక్తదానం చేయవచ్చు. సాధారణంగా, ఒక యూనిట్ రక్తాన్ని దానం చేసినప్పుడు, అది శరీరంపై ఎటువంటి ప్రభావాన్ని చూపదు. దీనివల్ల బలహీనంగా కూడా అనిపించదు. ఒక యూనిట్ రక్తాన్ని (సుమారు 300-350 మి.లీ) ఒకేసారి ఇవ్వవచ్చు. మానవ శరీరానికి చాలా సామర్థ్యం ఉంది. ఒక యూనిట్ రక్తాన్ని దానం చేస్తే రెండు రోజుల్లో మన శరీరంలో మళ్లీ తయారవుతుంది. తలసేమియా వ్యాధి గ్రస్తులకు నెలలో కనీసం రెండుసార్లైనా రక్తం ఎక్కించవలసి ఉంటుంది కాబట్టి మీరు చేస్తున్న ఈ రక్తదానం అత్యంత విలువైనది. చాలా స్ఫూర్తి దాయకమైనది కాబట్టి మీ అందర్నీ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను, అలాగే ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన అటవీశాఖ వారికి, ఐ.ఎఫ్. ఎస్. సిద్ధార్థ విక్రమ్ సింగ్ గారికి, రిటైర్డ్ డి.ఎఫ్.ఓ హరిప్రసాద్ గారికి, రుదిరా బ్లడ్ బ్యాంక్ వారికి, ఈరోజు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నవారికి కృతజ్ఞతలు, అభినందనలు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకటరమణ, డా. చందునాయక్ రిటైర్డ్ డి.ఎఫ్.ఓ. హరిప్రసాద్, డా. నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కలిసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. సచివాలయంలో ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్‌కు ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుల వృత్తులను కాపాడాలి

• నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్



ఖమ్మం, జూన్21(నినాదం న్యూస్): తరతరాలుగా కులవృత్తినే నమ్ముకుని అనేక జాతులు తమ జీవనవిధానాన్ని కొనసాగిస్తున్నాయని కులవృత్తులను కాపాడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. కులవృత్తులను కాపాడడానికి ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా చదువు ఉద్యోగాలను వదిలేసి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కులవృత్తినే నమ్ముకొని జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. కానీ కొన్ని కార్పొరేట్ శక్తులు కులవృత్తులను కొల్లగొట్టేందుకు కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటుచేసి యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సెలూన్ లు లాభాల వరకే పని చేస్తాయని ఇది సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. ప్రజలతో మమేకమై ప్రతి కార్యక్రమంలో కులవృత్తులను కాపాడుకుంటూ ప్రజా సేవలో భాగంగా పనిచేసే కులాల వారికి ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్పొరేట్ శక్తులకు అవకాశం ఇస్తే మంచి చెడులకు అవకాశమే ఉండదన్నారు. కార్పొరేట్ సెలూన్లను తొలగించే వరకు పోరాడుతామని, దీనిని జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి కులవృత్తులను కాపాడుకుంటామని అన్నారు. కులవృత్తులపై ఆధారపడిన వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని ముగ్గురు మంత్రులకు విన్నవించామని వారు సానుకూలంగా స్పందించారని జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా నాయకులు, నగర సభ్యులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్‌టి రామారావు విగ్రహావిష్కరణ



వైరా, జూన్ 21 (నినాదం న్యూస్): వైరా మండలం ఖానాపురం గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బిక్కసాని నరసింహులు. పార్టీ జాతీయ అధికార ప్రతినిది టీటీడి బోర్డు డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్. పార్టీ ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామ నాథం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైరా మండల కేంద్రం నుంచి ఖానాపురం గ్రామం వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు మోటార్ సైకిల్ కార్ల ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సభలో బక్కని నరసింహులు టిటిడి బోర్డు డైరెక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానుభావుడని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చారని. నిరుపేదల సంక్షేమం కోసం ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలలో నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరు చలపతిరావు, మండల అధ్యక్షులు సురేందర్, వైరా పట్టణ అధ్యక్షుడు బొల్లినేని శ్రీనివాసరావు, తాత సుధాకర్, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దపోలు రామకృష్ణ, గాలి రామకృష్ణ, కట్ట రంగారావు, వీరపునేని కిషోర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, ఎస్ కే రఫీ మౌలాలి, తెలుగు మండల అధ్యక్షుడు పత్తిపాటి సురేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగకరం

- ప్రతిఒక్కరూ యోగా చేయాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి, జూన్ 21 (నినాదం న్యూస్):** ఆరోగ్యకర జీవనయానానికి యోగ ఎంతో ఉపయోగకరమని, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడీఓసీ కార్యాలయంలో వైద్య, ఆయుష్, శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం "యోగా ఫర్ వన్ ఎర్త్ ... వన్ హెల్త్" థీమ్ చేపట్టి నట్లు తెలిపారు. శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి, మంచిని ఆచరిస్తూ, మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాధించేందుకు దివ్యమైన ఆయుధంగా యోగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా మనస్సు అలజడి లేకుండా నిర్మలంగా ప్రశాంతంగా ఉంటుందని, తద్వారా వచ్చే ఆలోచనలతో మరింత ప్రభావవంతంగా ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. యోగా అనేది వ్యాయామం కాదని ,ఇది శరీరానికి ఆరోగ్యానికి, మనసుకు ప్రశాంతతను ఇచ్చే గొప్ప మార్గమని అన్నారు. నిత్యం యోగా సాధన మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని యోగా చేయడం దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా బలంగా, మానసికంగా నిలకడగా శక్తి వంతంగా ఉంటామని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేసేందుకు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. మనం ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు మన కుటుంబం సంతోషంగా ఉంటుందని, విధుల నిర్వహణలో అంకితభావం అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆయుష్ వైద్యులు డా తనూజా రాణి, డిపిఓ వీర భద్రయ్య, డీసీస్ సంపత్ రావు, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..**

అత్యవసర వైద్య సేవలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధుల ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధుల నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ర్యాపిడ్ టీమ్ లు నిర్వహిస్తూ తక్షణ వైద్య సేవలు అందించేలా చూడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలలో దోమల వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డులలో మురుగునీరు నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. తన అనుమతి లేకుండా సిబ్బందికి డిప్యూటేషన్లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టీబీ ముక్త్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షక డా నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డీఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో ఇప్పటివరకు సన్నబియ్యం పంపిణీ 75 శాతం పూర్తి..**

సన్నబియ్యం పంపిణీ 75 శాతం పూర్తి అయినట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు 3 నెలల రేషన్ ఒకే సారి పంపిణీ చేయాలన్న లక్ష్యం మేరకు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేయు ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 75 శాతం మంది లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకున్నారని, మిగిలిన లబ్దిదారులు ఈ నెలాఖరులోగా తీసుకోవాలని, చౌక దుకాణాల్లో స్టాక్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ జూన్, జులై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 277 రేషన్ షాపుల్లో ఇప్పటి వరకు 6746.616 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను చౌక ధరల దుకాణాల లో అందుబాటులో ఉంచడం ద్వారా మన జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర పథకాలు

- డీటీడీవో సౌజన్య



**వరంగల్, జూన్ 21(నినాదం న్యూస్) :** గిరిజన గ్రామాలలో సామాజిక మౌళిక సదుపాయాలు ఆరోగ్యం, విద్య ,గిరిజనుల జీవన నాణ్యతను మెరుగు పరచడం లక్ష్యంగా ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి , ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి సౌజన్య తెలిపారు. ఖానాపూర్ మండలంలోని భద్రుతండా , బోటిమీదితండాలలో ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం , ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా సౌజన్య మాట్లాడుతూ భారత దేశ సామాజిక ఆర్థిక ప్రధాన స్రవంతిలోకి అనుసంధానించడానికి, గిరిజనుల ఆదాయ ఉత్పత్తి ,ఆర్థిక సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడానికి గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద ఆధార్ కార్డు నమోదు ,రేషన్ కార్డు ,నివాస ,కుల ధృవీకరణ పత్రాలు ,పిఎం మాతృవందనయోజన ,మిషన్ ఇంద్రధనుష్ ,ముద్రయోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు ,ఆయుష్మాన్ భారత్ ,టీబి ముక్త అభియాన్ ,పిఎం జన్ ధన్ యోజన ,పిఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈసమావేశానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కె.శ్యామల ,ఏ.రవి అధ్యక్షతన వహించగా ,ఖానాపూరం తహశీల్దార్ నంగునూరు రమేష్ , ఎంపీడీవో సునీల్ కుమార్ , మెడికల్ ఆఫీసర్ జ్యోతి ,పశు వైద్య అధికారి శ్రీలక్ష్మి , విండ్య , డీటీడీఓ ఎస్ ఆర్ పి శివాజాత్ గంగయ్య , వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , ఐసిడిఎస్ అధికారులు, బ్యాంకు అధికారులు,మాజీ సర్పంచ లు ,మాజీ ఎంపిటీసీలు , గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి ఉత్తమమార్గం యోగా



**నూతనకల్, జూన్ 21నినాదం న్యూస్:** యోగా, వ్యాయమం పలురోగాల నియంత్రణ ఆరోగ్యానికి ఉత్తమ మార్గమని యోగా గురువు చొక్కా రావు అన్నారు. నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవం లో భాగంగా ఎంఈఓ రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో దినచర్యలో భాగంగా యోగా సనాలు పాటిస్తే బీపీ,షుగర్, మానసిక,శరీరక ఒత్తిడి నియంత్రణలు ఉండటమే కాకుండా ప్రత్యేకించి మహిళ శరీరకృతిలో మార్పులు జరుగుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఉదయం కొంత సమయం కేటాయించి యోగ వ్యాయామంలో పాల్గొనాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంచి చదువు చెప్పిస్తాం..



**నూతనకల్ జూన్ 21నినాదం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మా తాళ్లసింగారం పాఠశాల ముందుకు వెళ్తున్నామని ప్రధాన ఉపాధ్యాయుడు గోపగాని సోమయ్య గౌడ్ అన్నారు. బక్కహేమ్లతండా గ్రామం బాధ్యతండ ఆవాసంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఐఏఎస్, ఐపీఎస్ ఇతర ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నవారిలో ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారిని వివరించారు. పాలకులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఉమ్మడి బాధ్యతగా తీసుకుని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దామన్నారు. తదనంతరం సంధ్య అనే విద్యార్థిని పాఠశాల నుంచి వస్తున్న సమయంలో సైకిల్ నుంచి జారిపడి చెయ్యికి దెబ్బ తగలడంతో పరామర్శించారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరెట్ కార్యాలయ ఆవరణం లోని గార్డెన్ లో నిర్వహించిన 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా లో పాల్గొన్ని యోగాసనాలు చెసారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిదుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉపశమనంలా ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ప్రజలందరికి యోగా డె శుభాకాంక్షలు తేలిపారు. ప్రజలు మానసిక ఒత్తిడి వల్ల బిపి, షుగర్, థైరాయిడ్, అస్తమా లాంటి ఆనారోగ్య సమస్యలు ఎదురుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యం యోగా, ధ్యానం చేయాలనీ సూచించారు.ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చేయటం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని, రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్యలని ఆదిగమించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ పి చంద్రశేఖర్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కేంద్రంలోని అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ట్రైనీ ఎస్సై శ్రీకాంత్



**మంగపేట, జూన్ 21 (నినాదం న్యూస్):** యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ట్రైనీ ఎస్సై శ్రీకాంత్ అన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించడంలో డ్రగ్స్ ప్రభావం అనే అంశంపై మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్టూడెంట్స్ కు మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి ఆదేశాల మేరకు శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి, మద్యపానం, ధూమపానం, మాదక ద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ నాయిని వీరేంద్రు, లెక్చరర్స్ సంతోష్ , రజిత, అనిత, మధుకర్ రెడ్డి, లక్ష్మణ్ , రవీంద్ర నాయక్ , రేణుక, అనిల్ కుమార్, వైష్ణవి, మంగపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక జిల్లా కో కన్వీనర్‌గా జిన్నాలచ్చయ్య



**డోర్నకల్/మరిపెడ జూన్ 21(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దళిత జర్నలిస్టు ఐక్యవేదిక న.నూతన అడ్ హక్ కమిటీ ఏర్పడింది. నూతన జిల్లా కన్వీనర్ గా కట్కూరి ప్రసాద్,జిల్లా కో కన్వీనర్ గా మరిపెడ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ లోకి జిల్లాలోని తొర్రూర్ మండలానికి చెందిన పూర్ణ, నెలికుదురు మండలం మహేందర్, కేసముద్రం మండలానికి చెందిన మంద విక్రమ్, ఇనుగుర్తి మండలానికి చెందిన సోమరపు శ్రీరాములు,కొత్తగూడ మండలం చెందిన తీగల ప్రేమ్ సాగర్, కురవి మండలనికి చెందిన గండమల రోశయ్య, మహబూబాబాద్ మండలానికి చెందిన ధర్మవరం శ్రీనివాస్, రుకుల కిరణ్, వల్లందాస్ సుధీర్ ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.సంఘం బలోపేతనానికి కృషి చేస్తామని జిల్లాలో అన్ని మండలాలలో మండల కమిటీ ఏర్పాటు చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయాలను అమలు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని సంఘం భావిస్తుందన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**మల్హర్, జూన్ 21( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య, ఆధ్వర్యంలో మలహార్ రావు మండలం కొయ్యూర్ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాకవత్ సవేందర్,హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ ఊపిరి తెలంగాణ అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచించి నిత్యం తెలంగాణ సాధన కు పనిచేసి న గొప్ప మనిషి మహనీయుడు జయశంకర్ జాతి పీత వారి ఆశయాలను కొనసాగించాలని కోరుచున్నాము త్వరలో కొయ్యూర్ లో తెలంగాణ ఉద్యమకారుల ప్రజాసంఘాల మేధావుల ప్రొఫెసర్లు ప్రజాప్రతి నిధులకులసంఘాల సహకారంతోటి త్వరలో విగ్రహం పెడతామని అందరు వారి ఆశలుసాధన కొనసాగించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల కుల సంఘాలనాయకులు టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు తా జోద్దీన్, మాజీ కోఆప్షన్ కలిముద్దీన్, బోయిని రాజయ్య యాదవ్ గడ్డం ప్రేమ్, రవీందర్, పోచయ్య, బాలయ్య, మహేందర్ ,పోచయ్య, శ్రీను, లక్ష్మణ్, లక్ష్మణ్ గౌస్, గ్రామపంచాయతీ కార్మికులు కమలుద్దీన్ ,పెంటయ్య, సమ్మయ్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో అదుపులోకి నేరాలు


- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహా
- కోదాడ పట్టణంలో నూతనంగా 73 సీసీ కెమెరాలు ఏర్పాటు



**కోదాడ,జూన్ 21 (నినాదం న్యూస్):** నేరాలు పసి కట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం జిల్లా ఎస్పీ నర్సింహ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 27.50 లక్షలతో ఏర్పాటు చేసిన 73 సీసీ కెమెరాల పోలీస్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసి కెమెరా ఏర్పాటు పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు... అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.... ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ద్రోహదా పడతాయన్నారు. రాత్రి సమయాలలో ఆకతాయిలో అల్లరి మూకలను గుర్తించేందుకు కెమెరాలు ఉపయోగపడతాయన్నారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి త్వరితగతన ఏర్పాటు చేస్తున్నందుకు పట్టణ పోలీస్ శాఖను వారి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సిఐలు శివశంకర్ రజిత రెడ్డి టి పి సి సి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు మేళ్లచెరువు కోటేశ్వరరావు కొమరగిరి రంగారావు తదితరులున్నారు.


## స్వయం ఉపాధి అవకాశాలతో అభివృద్ధి

- ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్



**కోదాడ,జూన్ 21 (నినాదం న్యూస్):** యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో నాగార్జున లాడ్జి కాంప్లెక్స్ లో శ్రీ వెంకటేశ్వర హోటల్ ను ప్రారంభించి మాట్లాడారు. హోటల్ యజమానులు స్థానికులకు ఉపాది అవకాశాలు కల్పించి వారికి జీవన భృతి కల్పించాలన్నారు. వ్యాపార వాణిజ్య రంగాల అభివృద్ధితో పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర హోటల్ వినియోగదారులకు రుచికరమైన పలహారాలు తినుబండారాలు అందజేసి పేరు గడించాలన్నారు. నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, నాయకులు ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు మాజీ కౌన్సిలర్ కమదన చందర్ రావు హోటల్ నిర్వాహకులు గుండపునేని వేణుగోపాలరావు, గుండపునేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఉల్లాసం



**చింతపల్లి, జూన్ 21( నినాదం న్యూస్):** మానసిక ఉల్లాసం కోసం ప్రతి విద్యార్థి యోగా సాధన అలవర్చుకోవాలని ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. వెంకట్ రెడ్డి సూచించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగాను సాధన చేసినట్లయితే, మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఉత్తమ లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యోగా అభ్యాసంతో మెదడు చురుకుగా పనిచేస్తుందని, దాంతో జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. పెరిగిన జ్ఞాపక శక్తితో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో యోగా అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సరిత లు విద్యార్థుల చేత పలు రకాల యోగాసనాలను చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



**చింతపల్లి, జూన్ 21 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆలయ కమిటీ శ్రీకారం చుట్టింది. మండల కేంద్రంలో సుమారు 350 సంవత్సరాల క్రితం అలంపల్లి వంశస్థులు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. గతంలో ఆలయ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడేవని గ్రామంలోని కొందరు పెద్దలు చెప్తుంటారు. అయితే ఇటీవల కాలంలో వాస్తు దోషము ఉందని, ఆలయ ప్రహరీ గోడ నిర్మాణము మార్చాల్సి ఉంటుందని ఆలయ కమిటీ నిర్ణయించింది. దాంతో పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అలాగే ఉంచి, ఆలయ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి స్థపతి విజయరామకృష్ణ ప్రణాళిక రూపొందించారు. ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు కొన్ని వాస్తు పరమైన గణాంకాలతో ఆలయంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని పునర్మించడానికి ఆలయ కమిటీ తీర్మానించినట్లు తెలుస్తోంది. దాంతో గత రెండు రోజులుగా నిర్మాణ పనులు కోసం శ్రీకారం చుట్టారు. సుమారు 40 లక్షల రూపాయల వ్యయం తో ఆలయ పునర్నిర్మాణము చేయనున్నట్లు కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య తెలిపారు. ఆలయ నిర్మాణంలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శేఖర్, కోశాధికారి ఎల్లంకి రవి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, విగ్రహాల మన్మధా చారి, వీరమళ్ల యాదయ్య, పిల్లి వెంకన్న,బొల్లాని సత్యనారాయణ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కుకుడుపు సదానందం, ఉప్పల యాదయ్య, ఆదిత్యని భాస్కర్ శర్మ, ఎర్ర వెంకటయ్య,నామని శ్రీనివాస్, సోమరాజు రాజు,ఎల్లంకి రాములు, కుకుడాల శ్రీనివాస్,మేస్త్రీలు బ్రహ్మం, చదురువెల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## హేమాచలుడిని దర్శించుకున్న బెల్లంకొండ సురేష్



**మంగపేట, జూన్ 21 (నినాదం న్యూస్) :** రెండవ యాదగిరిగుట్ట గా ప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శని వారం సినీ నిర్మాత బెల్లంకొండ సురేష్, సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్, బెల్లం కొండ గణేష్‌లు ప్రత్యేకపూజలు చేశారు. శనివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన బెల్లంకొండ సురేష్ కుటుంబ సభ్యులకు ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పవన్ కుమారా చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, సిబ్బంది లక్ష్మీనారా యణ, శేషు, గణేష్, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత యోగాను దినచర్యగా మార్చుకోవాలి

- ప్రిన్సిపల్ వి.వెంకటేశులు



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 21 (నినాదం న్యూస్) :** ఒత్తిడి ఆందోళనతో సతమతమవుతున్న యువత యోగాను తమ దినచర్యగా మార్చుకోవాలని శ్రీ. వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.వి. వెంకటేశులు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులు సుబ్రమణ్యం సుధాకర్ పివిసి జనరల్ మేనేజర్ మిశ్రా రిటైర్డ్ హెడ్ మాస్టర్ సోమిరెడ్డి తో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని కొనియాడారు. మానసికంగా శారీరకంగా సమతుల్యత సాధించాలంటే యోగ ఒక్కటే మార్గమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలకు పైగా యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. సుమారు 60 మంది విద్యార్థులు యోగాలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కేర్ టేకర్, వడ్డానం శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మధుసుదన్ , సృజన అధ్యాపకులు ఎల్లయ్య ,లింగయ్య, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ విజయలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**నాచారం, జూన్ 21 (నినాదం న్యూస్) :** జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి జన్మదిన వేడుక సందర్భంగా వారిని కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్.

# యోగా ఒక శక్తివంతమైన సాధనం

• **రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని, యోగాను కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని రవికుమార్ యాదవ్ సూచించారు. శనివారం మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు గరికపాటి మోహన్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇన్చార్జి రవికుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఐక్యతకు ప్రతీక యోగ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరిని ఏకం చేసేది యోగ అని తెలిపారు. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు,ఇది శరీరం, మనస్సు, ఆత్మలను ఏకం చేసే ఒక ప్రాచీన పద్ధతి అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన మంచి రోజు యోగా రోజ అని తెలిపారు. యోగా శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, శరీరాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరమని ఒత్తిడిని తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీవాసులు, రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, పట్టాభిరామ్, ప్రభాకర్, ఆకుల లక్ష్మణ్, జితేందర్, గణేష్ ముదిరాజ్, మహేష్ యాదవ్, రాము, శ్రీనివాస్, కృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ను శ్రీ జగన్నాథ్ రథయాత్రకు ఆహ్వానించిన ఇస్కాన్ దేవస్థాన సభ్యులు



**కుత్బుల్లాపూర్, జూన్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇస్కాన్ దేవస్థాన సభ్యులు ఆహ్వానన్నీ అందజే శారు. ఈ నెల 27న నిర్వహించే శ్రీ జగన్నాథ్ రథయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిం దిగా కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ దేవ స్థాన సభ్యులు,నిర్వహకులు విద్యాకల్ప న, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులతో పాల్గొన్నారు..

# నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

• **ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



**కీసర, జూన్ 21, (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాల దగ్గర నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తో పాటు పలువురు నాయకులతో కలసి లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు. ఈ య్యొక్క పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, అధికారులు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కోల కృష్ణ యాదవ్, ముప్పా రామారావు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేరుగు ముత్యాలు యాదవ్, యాష్కి శంకర్ గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపేట్ శ్రీనివాస్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సోదరులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని మొక్కను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**చేవెళ్ల, జూన్21 (నినాదం న్యూస్):** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఎస్ ఐ శిరీష అన్నారు. శనివారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో భాగంగా హరితసేన చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పూలపల్లి పృధ్విరాజ్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు కలిసి ఎస్ ఐ శిరీష పార్టీ రాష్ట్ర హరితసేన కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, సీనియర్ నాయకుడు ఆంజనేయులు నూతికాడి భోజ నారాయణ 20 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై శిరీష హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ గారు చేపట్టిన బృహత్తర కార్యక్రమం లో పిల్లలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని పిల్లలను కోరారు. ప్రతీ ఇంట్లో ఏ కార్యక్రమం ఏదైనా మొక్కలు నాటే సంస్కృతి పెంచుకోవాలని అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి ఏదైనా ఉంది అంటే కేవలం మంచి చదువు, మంచి వాతావరణం అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉంది అన్నారు. మోడల్ స్కూల్ పరిధిలో మొక్కలు సంరక్షణ కొరకు జూనియర్ కాలేజ్ పిల్లను నియమించడం జరిగింది. ఇంతటి గొప్ప కార్యక్రమం లో అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్ప రెడ్డి బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్, ఉపసర్పంచ్ భాస్కర్, నరేందర్, శ్రీధర్ రెడ్డి, దండు సతీష్, అభిషేక్, ప్రవీణ్, అసిఫ్, సలీఫ్ ఆలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలి

• **గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



**రంగారెడ్డి ప్రతినిధి, జూన్21 (నినాదం న్యూస్) :** సమాజంలో ఆరోగ్య వంతమైన జీవనం గడిపేందుకు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శనివారం 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనిం చాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరో గ్యాన్ని మెరు గుపరచ డంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నా రు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని ఆనం దంగా ఉండాలని గవర్నర్ అన్నారు. విద్యార్థులలో యోగా భ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుం దని ఏకాగ్రతను పెంపొంది స్తుందని, ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారా విద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు సాధనమని ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్ని అందించిన మహర్షి పతాం జలి చిరస్మరణీయులను అన్నారు. క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరో గ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల కోర్టులో ఘనంగా యోగా డే

**చేవెళ్ల, జూన్21 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కోర్టు ఆవరణలో చేవెళ్ల న్యాయవాదులు యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగ చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయనీ ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ఏకాగ్రతను పెంచుతుంది, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, శరీర దృఢత్వాన్ని పెంచుతుంది నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది అని అన్నారు. అంతే కాకుండా యోగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది, అలాగే శరీర బరువును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ తలారి ప్రకాశం, శివరాజ్ గౌడ్ మరియు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యోగా ప్రక్రియ ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

• **ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్, జూన్21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్ర లోని డెకథ్లాన్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు "స్టాలియన్ స్ట్రీమ్ ఫిట్నెస్, డెకథ్లాన్, నవయుగ్ డిజిటల్స్ సం యుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి మంచి ఆరోగ్య, అలవాట్లను అందించింది భారత దేశమేనని, యోగ అభ్యాసన ద్వారా ఫిజికల్లీ, మెంటల్లీ, ఎమోషనల్లీ, సైకలాజికల్లీ ఫిట్ గా ఉంటామని తద్వారా చేసే ప్రతీ పనిలో విజయం చేకూరుతుందన్నారు. ఉప కమిషనర్ నరసింహ, స్టాలియన్ ఫిట్నెస్ నిర్వాహకులు సురేష్, అభిషేక్, నవయుగ్ డిజిటల్ నిర్వాహకులు హర్ష అండ్ బిజిత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, నదీమ్ రాయ్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్ పాల్గొన్నారు.






# యోగా వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, జూన్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఆక్సిజన్ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**మహేశ్వరం, జూన్ 21( నినాదం న్యూస్) :** యోగ సాధనతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఫెయిత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పి.వి జగన్ నాయక్ అన్నారు. శనివారం శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి మెమోరియల్ ఫేయిత్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంత పూర్ బేగంపేట్ పబ్లిక్ స్కూల్ ఎస్టీ గిరిజన బాల బాలికల హాస్టల్ యందు అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని హాస్టల్లో యోగ కార్యక్రమం నిర్వహించారు. హాస్టల్ లో 200 మంది విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది యోగ ఆసనాలు వేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ పీవీ జగన్ నాయక్ మాట్లా డుతూ... ప్రజలు ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచిం చారు. ముఖ్యంగా యువత యోగా చేయడం వల్ల చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగా వల్ల అన్ని రకాల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు యోగసనాలు వేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగ సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతంగా ఉంటారని చెప్పారు. యోగా సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించాలని యోగ కార్యక్రమం నిర్వహించాలన్నా రు. యోగ వలన కలిగే ప్రయోజనాలను ప్రజలు ఆరోగ్యంగా బాగుండాలంటే ప్రతి రోజు యోగ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సామాజికవేత్త గురుమూర్తి, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# హఠయోగా ఆశ్రమం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

• **ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**





**జవహర్ నగర్/దమ్మాయిగూడ జూన్ 21 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ గురువు శంకరాచారి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సాయి భవాని ఫంక్షన్ హాల్లో యోగ వేడుకలను శనివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, "నాకు ఇప్పుడు 72 ఏళ్ల వయసు ఉందని నా ఆరోగ్య రహస్యం ప్రతి రోజూ యోగా చేయడమే," అని తెలిపారు. అనంతరం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లా డుతూ యోగా వల్ల శరీరం, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యోగానే అన్నిటికి మూలమని సర్వరోగ నివారణగా యోగా పనిచేస్తుందని, ప్రపంచంలోనే అద్భుతమైన శక్తి యోగాకే ఉన్నదని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం యోగా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. అనంతరం హఠ యోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి మాట్లాడుతూ, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, శ్వాసపై నియంత్రణ కలిగించే గొప్ప శాస్త్రమని వివరించారు. యోగాను ప్రతిరోజూ ఆచరించడం వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి, ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నుండి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కొటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కారింగుల నిహారిక గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, నాయకులు బూడిద వెంకటేష్, దయాకరాచారి, రమేష్ చారి, డి ఎస్ ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్లవెంకటేశ్వర్లు, ఎం. పరమేష్ చారి, బి ఆర్ఎస్ నాయకులు కొండల ముదిరాజ్, కారింగుల నిహారిక గౌడ్, దమ్మైగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మేకల కావ్య, బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు వచాన్ కుమార్, గోగులసరిత, టీపీసిసి కార్యదర్శి గోగూరి దేవేందర్ రెడ్డి, జవహర్ నగర్ సిఐ సైదయ్య, అడ్మిన్ ఎస్సై ఇద్రిస్ అలీ, మహిళ ఎస్సై బి. మమత రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందార గణేష్ చారి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ పార్టీ అధ్యక్షులు ప్రజాసంఘాల నాయకులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా చేయడంతో ఆరోగ్యానికి మేలు : ఎంపీడీవో వెంకన్న గౌడ్



**కొడంగల్, జూన్ 21 (నినాదం న్యూస్) :** యోగా చేయడం తో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని బొంరాస్ పేట్ ఎంపిడిఓ వెంకన్న గౌడ్ అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా బొంరాస్ పేట్ మండలం లోని రేగడిమైలారం గ్రామంలో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా చేయడం మంచిదని, యోగా చేయడం దినచర్య లో భాగంగా అలవాటు చేసుకుంటే ఆరోగ్యం గా జీవించవచ్చునీఆయన తెలిపారు. యోగా చేయడం వలన శరీర అవయవాలు సక్రమంగా పనిచేస్తా యని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి యోగాసనాలు వేశారు. రేగడిమైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు డి.చంద్రప్ప, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటయ్య,అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెవిటి శ్రీనివాస్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచేది యోగా : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఈ ఉరుకుల పరుగుల జీవితంలో నిత్యం కొంత సమయాన్ని కేటాయించి యోగాభ్యాసం చేస్తే రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చునని, యోగాసనాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా మనస్సుని కూడా ప్రశాంతంగా ఉంచుతాయని, ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షును పెంచేది యోగ అని వి జగదీశ్వర్ గౌడ్ అభివర్ణించారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ పార్క్ నందు నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరం (యోగ వేదిక)ను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధనలో పాల్గొని ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు ఆయన యోగా బృందానికి అభినందించారు. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతి అయిన యోగా, శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి అత్యంత విశ్వసనీయ మార్గాలలో ఒకటిగా ఉద్భవించిందని, ప్రపంచానికి భారత దేశం అందించిన ఓ దివ్య వరప్రసాదం యోగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 23వ డివిజన్ శ్రీ లక్ష్మి లేఔట్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాలనీవాసుల ద్వారా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి తెలిసింది. హనుమంత రెడ్డి వారి సమస్యపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 25 లక్షల నిధులు మంజూరు చేయించి శనివారం రోడ్డు పనులను ప్రారంభించారు. సీనియర్ కాం గ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్‌బాబు, మందలపు రమేష్ బాబు, బండ్ల విజయ్ కుమార్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, నాగరాజు, విజయలక్ష్మి, రాణి, అనుపమ, మధు, వాసు, రమణ, మురళి, మహేష్, మందలపు శ్రీహరి, వెంకట్, ప్రవీణ్, సతీష్, సందీప్, నాని, హరిబాబు, వెంకటేశ్వరులు, బొడ్డు విజయ్, రమ, నవ్య, సరితారెడ్డి, పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో ఎకరాలు 6:30 గుంటల భూమి ఉండగా ఇందులో కొందరు రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూమిని భూకబ్జా చేసి అక్రమ లేఅవుట్ ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని విచారణ జరిపి ప్రభుత్వ భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ స్థానిక సంబంధిత అధికారులకు ఉన్నతాధికారులకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పిర్యాదు ద్వారా తెలుపడం జరిగింది. దీనిపై వివిధ మీడియాలో ఈవిషయాన్ని దినపత్రికలలో ప్రచురణ జరుపడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు. శనివారం జమ్మికుంట తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ సర్వేయర్ మనోజ్ రావు స్థల పరిశీలన చేసి వారం రోజుల లోపు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431 లో ఎకరాలు 6:30 గుంటల భూమిని సర్వే చేసి నివేదికను తహశీల్దార్ కి పై ఉన్నతాధికారులకు సర్వే కాపీ నివేదికను సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండి.సలీంపాష, స్థానికులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ జీవితం తెలంగాణ పోరాటానికి అంకితం



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** .ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఉద్యమకారుల ఐక్యతా దివస్ గా జరుపుకోవాలని పిలుపునిచ్చారని అన్నారు. ఆచార్య జయశంకర్ తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ అని ఆయన జీవితం పుట్టుక తనది, చావు తనది, బ్రతుకంతా తెలంగాణది, అంతటి త్యాగంతో తెలంగాణ సాధన పోరాటానికి గొప్ప సిద్ధాంత కర్తగా గొప్ప స్ఫూర్తిని అందించిన గొప్ప త్యాగ ధనుడు జయశంకర్ అని కొనియాడారు. వారి ఆదర్శంతో ఉద్యమకారులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుంటామని అన్నారు. గత ప్రభుత్వాలు ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల అంశాన్ని ఆరు గ్యారంటీల్లో చేర్చి గౌరవించిందని ఆ హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇవ్వాలని, ఎటువంటి తాత్సారం చేయకుండా పెన్షన్ ఇంటి స్థలాలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యమాకారులంతా ఐక్యంగా ఉండి, సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తూనే ఉద్యమకారుల హక్కుల సాధనకు, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని, ఆచార్య జయశంకర్ సార్ పోరాట స్పూర్తితో తెలంగాణ ఆకాంక్షలను సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కనవేన శ్రీనివాస్ యాదవ్, ఆరే రమేష్ రెడ్డి, రావుల రాజబాబు, పెద్ది కుమార్, మాదారపు రత్నాకర్, వంగ రామకృష్ణ, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, బిజిగిరి శ్రీకాంత్, గైకొటి రాజు, అకినపల్లి వెంకటేష్, ఉప్పు దుర్గయ్య, బైరెడ్డి రవీందర్ రెడ్డి, రామ్ రవి, రాజేరు, మల్లేష్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కౌశిక్ రెడ్డికి బెయిల్..
## న్యాయం గెలిచింది

- కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్) :** ప్రజల కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి పోరాటం చేసే యువ నాయకుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసును కాజీపేట కోర్టు తిరస్కరించి బెయిల్ మంజూరు చేయడంపై న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగిందని కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ఒక క్రషర్ యజమానిని డబ్బుల కోసం బెదిరించాడని సుబేదారి పోలీస్ స్టేషన్లో అక్రమ కేసు నమోదు చేయగా శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు కౌశిక్ రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరుపరచగా కౌశిక్ రెడ్డి తరఫున వాదించిన లాయరు మాటలను విశ్వసించిన కాజీపేట కోర్టు న్యాయం కౌశిక్ రెడ్డి వైపే ఉన్నదని గ్రహించి ఎమ్మెల్యేకు బెయిల్ మంజూరు చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కుదిరిందని అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుండడంతో ప్రభుత్వానికి ఇది నచ్చక ఆయనపై అక్రమ కేసులు నమోదు చేయాలని చూస్తుందని కానీ న్యాయవ్యవస్థ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండదని ఇది మరోసారి స్పష్టం అయిందని ఆయన అన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



**.జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన యోగా గురువు కోడిగూటి మొగిలయ్య హాజరై కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి యోగ ఆసనాలను చేయించారు. వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. నిత్య జీవితంలో యోగ చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం పొందుతామన్నారు. కాగా, ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. అనంతరం యోగా గురువు మొగిలయ్యను కళాశాల అధ్యాపకుల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, అకాడమిక్ కో అర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా. కె.గణేష్, వి.కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## వన్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**.కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వన్ ఆసుపత్రిలో కరువైన శాస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆస్పత్రి సిటీ సర్జన్ డాక్టర్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గాజంగి రాజశేఖర్ 46 గత రెండు సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగాడ ని తెలిపారు. హైదరాబాదు లోని ఆస్పత్రులను సంప్రదించగా అక్కడ కూడా ఈ కేసును తీసుకోలేద ని , అంతటి ఇష్టమైన కేసు ను తా ము టేకప్ చేశామని తెలిపారు. తీవ్రమైన చాతినొప్పి శ్వాస తీవసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వెంటనే ఆయన కుటుంబ సభ్యులు తమ ఆసుపత్రికి తీసుకురాగా అతనికి అవసరమైన వైద్య పరీక్షలన్నీ చేశామని తెలిపారు. సుమారు 12 నుంచి 14 గంటల పాటు శ్రమించి ఓపెన్ హార్ట్ సర్జరీ తో పాటు రెండు వాల్వులను రీప్లేస్మెంట్ చేశామని తెలిపారు. ప్రస్తుతం పేషంట్ కోరుకున్నాడని చాతి నొప్పి శ్వాస ఇబ్బందులు ఏమీ లేవని తెలిపారు. ఈ ఆపరేషన్ లు ఆరోగ్యశ్రీ పథకంలోనే చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ గోవింద్ యాదవ్ డాక్టర్ ప్రత్యూష ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

### రచ్చబండ ద్వారా
## కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై కృషి

**-పర్యావరణ పరిరక్షణ సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు**



**.జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మోత్క గూడెం శక్తి కేంద్రం పరిధిలోని శంకర్ నందన గార్డెన్ పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పర్యావరణ పరిరక్షణ సహా కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం పండిత్ దీన్ దయాల్ ఆసియాలకు అనుగుణంగా ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, విధి వ్యాపారుల కోసం ముద్ర లోన్, పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం, నిరుద్యోగుల కోసం మేకిన్ ఇండియా అనేక పథకాలను అందిస్తూ మరియు ఈ పథకాల ను ప్రజలు చేరే విధంగా మనం అందరం కృషి చేయాలని అప్పుడే వారి పరిపాలనకు స్వార్థత ఏర్పడుతుందన్నారు.

## నియోజకవర్గ పరువు తీస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- ప్రజా ప్రభుత్వంలో తప్పు ఎవరు చేసినా శిక్ష తప్పదు
- యూత్ కాంగ్రెస్ నేత చిన్నాల శ్రీకాంత్ యాదవ్



**.జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ నియోజకవర్గం ప్రజలను మోసం చేసి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచిపోయి అక్రమ సంపాదన లక్ష్యంగా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ వ్యాపారాన్ని బెదిరించడమే లక్ష్యంగా తన ప్రవర్తన ఉందని యూత్ కాంగ్రెస్ నేత చిన్నాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చేసిన తప్పుడు పనికి శిక్ష అనుభవించక తప్పదని నిజాయితీగా వ్యాపారం చేసుకునే క్రషర్ యజమాని దగ్గర 50 లక్షలు డిమాండ్ చేసి ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించిన ఎమ్మెల్యే పై కేసు నమోదు చేస్తే స్వాతంత్ర పోరాటంలో పోరాటం చేసిన యోధుడి లాగా కౌశిక్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పు ఎవరు చేసిన శిక్ష అనుభవించక తప్పదని ప్రజాపాలనలో ఇలాంటి వారిని ప్రోత్సహించే ప్రసక్తే లేదని వారు తెలిపారు. హుజరాబాద్ నియోజకవర్గం పేరు చెడగొడుతున్న ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డికి పేరు ఉందని మీడియాలో ప్రచారం కోసం తప్ప ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదని రాజకీయాలను ప్రజాసేవను పక్కనపెట్టి సొంత లాభం కోసం వ్యాపారు లను బెదిరిస్తూ తాను గడుపు కుంటున్నారని వారు అన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి నీ జాతకం మొత్తం నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని ఎందుకు గెలిపించామని నియోజకవర్గ ప్రజలు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. ఇంకొకసారి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి తప్పుడు ప్రకటనలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వమని వారు హెచ్చరించారు. జమ్మికుంట ఎన్ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు బిసాడి వంశీ రమేష్ రాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**.జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మాచన పల్లి గ్రామం లో పోతురాజు సహిత పోచమ్మ నాగదేవతల ద్వితీయ వార్షికోత్సవాన్ని గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాచనపల్లి గ్రామంలో పోతురాజు సహిత పోచమ్మ నాగదేవతల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు ఉమాశంకర్ శర్మ రాజేందర్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు అర్చనలు అభిషేకాలు నిర్వహించి గ్రామస్తుల చేత కలశపూజ కార్యక్రమాలను కనుల పండుగగా నిర్వహించారు. పండితుల వేద మంత్ర చరణల మధ్య అంగరంగ వైభవంగా కళాశాభిషేకం నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామ ఆలయ పోచమ్మ తల్లి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపించారు.

## కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన జివిఆర్



**.కరీంనగర్, జూన్ 21 (నినాదం న్యూస్):** శంషాబాద్ విమానాశ్రయంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేను అరెస్టు చేసి వరంగల్ సుబేదారి పోలీస్ స్టేషన్కు తరలించాడని ఖండించిన కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. జి వి రామకృష్ణా రావు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై పాలక పార్టీ ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదు చేస్తోంది, బిఆర్ఎస్ పార్టీ క్యాడర్లో భయాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ కౌశిక్ రెడ్డి వంటి నాయకులను అరెస్టు చేస్తోంది, కానీ బిఆర్ఎస్ క్యాడర్ ఏదైనా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది, కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. పాలక కాంగ్రెస్ పార్టీ ప్రజలపై విశ్వాసం కోల్పోయింది, హామీ ఇచ్చిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమైంది. సమస్యలను మళ్లించడానికి అభివృద్ధి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో చురుకుగా పాల్గొంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ అరెస్టు చేసి వేధిస్తోంది. రాష్ట్రంలో ప్రతిరోజూ పాలక కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడి చేస్తోంది లేదా తప్పుడు కేసులు పెడుతోంది. ప్రభుత్వ పని తీరు పైన ప్రశ్నించే అధికారం ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఉంటుంది , అట్లని ప్రశ్నిస్తే దొంగ కేసులు బనాయించుతారా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ఇద్దరు రేవంత్ రెడ్డి తో కుమ్మక్కై మా నాయకుల పైన తప్పుడ్డు కేసులు పెడుతున్నారు. రేవంత్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డిపై ప్రతీకారం తీర్చుకుంటోంది. అతన్ని ఇబ్బందుల్లో ఉంచడానికి ఉద్దేశపూర్వకంగా అతనిపై అనేక అక్రమ కేసులు నమోదు చేయబడ్డాయి.

### గాజర్ల రవి కుటుంబ సభ్యులను
## పరామర్శించిన మాజీ ఎంపిటిసి



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ని వారి స్వగ్రామం వెలిశాల లో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి మర్యాదపూర్వకంగా కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, అమరుడైన గాజర్ల రవి ఫోటోకి పూలమాలలు వేసి,కన్నీటి జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశినా గజర్ల రవి కి జోహార్లు తెలుపుతున్నామన్నారు. ఉన్న ఊరిని కన్న వాళ్ళని వదిలి ఈ సమాజమే నా తల్లిదండ్రులు అంటూ,సమాజ విముక్తి తన ముందున్న కర్తవ్యం అని అడవి బాట పట్టరన్నారు. మావోయిస్ట్ ఉద్యమంలో దశాబ్దాల కాలం పనిచేసి సమసమాజ స్థాపన కోసం అమరులయ్యారని ఇ సందర్బంగా పేర్కొన్నారు. వాసాల రామస్వామి తో పాటు కుమార్ యాదవ్, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పై అక్రమ కేసులా..?



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్) :** అతి చిన్న వయసులోనే ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్గా ఎమ్మెల్యేగా క్రమ శిక్షణతో కూడిన నాయకుడిగా ఎదిగిన హుజురాబాద్ శాసన సభ్యు లు పాడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు భరించడం దిక్కుమాలిన చర్య అని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఇస్తానన్న హామీలపై గళం ఎత్తి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూర్వకంగా తప్పుడు కేసులు బనాయించి కేసులు నమోదు చేసి జైలుకు పంపడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. హుజరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే గెలిచిన యువ నాయకుడు కౌశిక్ రెడ్డి అని ముక్కు సూటిగా మాట్లాడడం ఆయన నైజం అని అలాంటి వ్యక్తిని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి అక్రమ కేసులు పెడుతున్నారని టిఆర్ఎస్ నాయ కులకు కేసులు కొత్త కాదని ఉద్యమాలు కొత్త కాదని ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. అక్రమ కేసులతో కౌశిక్ రెడ్డిని ఆపలేరని ప్రభుత్వం ఆయన పైన పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### మాధవ సేవా సమితి
## ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కోతిరాంపూర్ లోని గిద్దె పెరుమాళ్ళ గ్రౌండ్ లో ఉదయం యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాచార్యులు వనమాల రాజేశ్వర్ యోగా యొక్క నిర్వచనాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు . యోగ అనేది అష్టాంగములు , యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన , సమాధి లతో కూడినదన్నారు. యోగ అనేది మనసు, బుద్ధి, శరీరం ఈ మూడింటిని ఏకీకృతం చేసి ఆత్మలో పరమాత్మను కలపడమే యోగ అని తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ కార్యవాహ ఆదరణీయ పాక సత్యనారాయణ , పురప్రముఖులు, మాధవ సేవా సమితి అధ్యక్షులు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బద్దిపల్లి మట్టి రోడ్డు
## ఫార్మేషన్ పనులకు శంకుస్థాపన

**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామం నుండి బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ వరకు మట్టి రోడ్డు ఫార్మేషన్ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వేములవాడ హైవే రోడ్డు నుండి బద్దిపల్లి ఇందిరమ్మ ఇండ్ల వరకు తక్కువ దూరంతో వెలిచాల్ మీదుగా జగిత్యాల్ రోడ్డు వరకు చేరుకోవడానికి చాలా సౌకర్యవంతంగా ఉంటుందని స్థానిక ప్రజల కోరిక మేరకు 20 లక్షల నిధులు కేటాయించి పనులు ఈ రోజు ప్రారంభించామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, స్వామి గౌడ్, మురళి మనోహర్, సిరిపురం నాగప్రసాద్, పంజాల శ్రీనివాస్, రుద్ర మనోహర్, డిఈ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు





**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** పారమిత విద్యాసంస్థలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు ముఖ్య అతిథి గా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకలలో భాగంగా పాఠశాల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు వేశారు. విద్యార్థులచే ప్రదర్శిం చబడిన యోగాసనాలు, యోగా ప్రాముఖ్యత ని తెలిపే నృత్యాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ, ప్రపంచానికి యోగా ని పరిచయం చేసింది మన దేశమే అని, నిత్యం యోగా సాధన వల్ల ప్రతీ ఒక్క రూ జీవితంలో ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటా రని, యోగా సాధన వల్ల విద్యార్థులు కూడా వారి చదువులలో మంచిగా రాణిస్తారని తెలిపారు. అలాగే ఈ వయసులో కూడా తను ఆరోగ్యంగా ఉండడానికి కారణం నిత్య యోగా సాధననే అని, తనువు ను మనసును ఏకం చేసేదే యోగా అని, ప్రతీ ఒక్కరు రోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూ న, రశ్మిత, టియస్వి.రమణ, వినోద్ రావు, వియు యం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యా యులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, కవితాప్రసాద్, సమన్వయకర్తలు, యోగా శిక్షకుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**వికాస తరంగణి, ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో...**

వికాస తరంగణి, ప్రజ్ఞ వికాస్ఆధ్వర్యంలో కరీంనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్ లో శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో వికాస్ తరంగణి, ప్రజ్ఞా వికాస్ అనుబంధ సంఘాల బాధ్యులు పాఠశాలల కళా శాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. యోగ మాస్టర్ భాస్కర్ యోగాసనలు చెపించిన విధం అందరికి ఆకట్టుకున్నది ఇందులో భాగంగా సూర్య నమస్కారాలు,ప్రాణాయామాలు యోగస నాలు చేపించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి శేఖర్ రావు ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు,కే గౌతమ్ రావు,యాద కిషన్, సిరికొండ వెంకటేశం, శాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

**అల్ఫోర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు**

**కరీంనగర్ :** యోగా అందరికి అవసరమని, యోగా ద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని తద్వారా రోజు వారి కార్యకళాపాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసుకోగలగుతామని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి



యోగా దినోత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యోగా అనేది పురాతన శాస్త్రమని ఈ శాస్త్రం ద్వారా సమాజంలో ప్రతిఒక్కరికి లాభాలు చేకూరుతాయని కాని దీనిని ప్రతి ఒక్కరు సరియైన పద్దతిలో యోగా శాస్త్రంలో తెలుపబడినటువంటి నియమావళిని పాటించినట్లైతే ఎటువంటి వైద్య సలహాలు అవసరముండదని అభిప్రాయడుతూ,మన భారతదేశంలో ఆవిర్భవించినటువంటి ఈ యోగా శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, దీనిని మన దేశంలోనే కాకుండ ఇతర దేశాలలో సైతం ఒక గొప్ప ప్రక్రియగా పరిగనిస్తున్నారని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు ఆసనాలు, ప్రాణయామం ఆసనాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ముఖ్యంగా చిన్నారులు ప్రదర్శించినటు వంటి పలు నృత్యాలు నాటికలు నూతన ఉత్సాహాన్ని నింపాయి. చివరగా ప్రతి ఒక్కరు యోగను మర్చిపోవద్దని యోగా మూలాలను ఎప్పటికప్పుడు సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉసిరి జ్యూస్‌తో ఊహించలేనన్ని ప్రయోజనాలు



అన్ని జ్యూసుల్లో కెల్లా ఉసిరి జ్యూస్ అంత టేస్టీగా ఉంటుందని చెప్పలేం. ఎందుకంటే అది కాస్త ఘాటుగా, ఉప్పగా ఉంటుంది. అయితే ఉసిరి జ్యూస్ రుచికి బాగలేకపోయినా కానీ ఆరోగ్య పరంగ మాత్రం అద్భుతమైనదని చెప్పవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రతి రోజూ ఉసిరి జ్యూస్ తాగడం వలన అనేక సమస్యల నుంచి బయట పడవచ్చు నంట. కాగా, ఉసిరి జ్యూస్ తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏవో ఇప్పుడు చూద్దాం.



చర్మ ఆరోగ్యానికి ఉసిరి చాలా మంచిది. ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది. ఎందుకంటే ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. దీంతో చర్మం కాంతి వంతం గా తయారు అవడానికి ఇది సహాయపడుతుంది. అంతే కాకుండా ఉసిరి జ్యూస్ ప్రతి రోజూ తాగడం వలన ముఖంపై ఉన్న మచ్చలు కూడా తొలిగిపోతాయి. అలాగే ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉసిరి చాలా మంచిది. ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది. ఎందుకంటే ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతు ఇస్తుంది. దీంతో చర్మం కాంతి వంతంగా తయారు అవడానికి ఇది సహాయపడుతుంది. అంతే కాకుండా ఉసిరి జ్యూస్ ప్రతి రోజూ తాగడం వలన ముఖంపై ఉన్న మచ్చలు కూడా తొలిగిపోతాయి. అలాగే ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. జుట్టు సమస్యలు ఉన్న వారు ప్రతి రోజూ ఉసిరి జ్యూస్ తాగడం చాలా మంచిది. జుట్టు రాలడం లేదా బలహీనమైన జుట్టు, వంటి సమస్యలతో బాధపడే వారు ఈ జ్యూస్ తాగడం వలన వాటి నుంచి సులభంగా బయటపడగలుగుతారు. ఎందుకంటే ఉసిరిలో విటమిన్స్, మినరల్స్, కురులకు బలంగా తయారు చేసి, కురుల మూలాలకు మెరుగైన రక్త ప్రసరణ జరిగేలా చేస్తాయి. అంతే కాకుండా ఉసిరి జ్యూస్ తాగడం వలన ఇది జుట్టుకు సహజ కాంతినిస్తుంది. జుట్టు సమస్యలు ఉన్న వారు ప్రతి రోజూ ఉసిరి జ్యూస్ తాగడం చాలా మంచిది. జుట్టు రాలడం లేదా బలహీనమైన జుట్టు, వంటి సమస్యలతో బాధపడే వారు ఈ జ్యూస్ తాగడం వలన వాటి నుంచి సులభంగా బయటపడగలుగుతారు. ఎందుకంటే ఉసిరిలో విటమిన్స్,మినరల్స్, కురులకు బలంగా తయారు చేసి, కురుల మూలాలకు మెరుగైన రక్త ప్రసరణ జరిగేలా చేస్తాయి. అంతే కాకుండా ఉసిరి జ్యూస్ తాగడం వలన ఇది జుట్టుకు సహజ కాంతిని స్తుంది. జీర్ణక్రియ సాఫీగా సాగడంలో కూడా ఉసిరి అద్భుతంగా పని చేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. కడుపు ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడే వారు ప్రతి రోజూ ఉసిరి జ్యూస్ తాగితే ఆ సమస్యల నుంచి ఈజీగా బయటపడవచ్చునంట. అంతే కాకుండా ఇది పేగు పనితీరును మెరుగుపరుస్తుంది, విషాన్ని తొలగిస్తుందంట. జీర్ణక్రియ సాఫీగా సాగడంలో కూడా ఉసిరి అద్భుతంగా పని చేస్తుందంటున్నారు ఆరో గ్య నిపుణులు. కడుపు ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడే వారు ప్రతి రోజూ ఉసిరి జ్యూస్ తాగితే ఆ సమస్యల నుంచి ఈజీగా బయటపడవచ్చు నంట. అంతే కాకుండా ఇది పేగు పనితీరును మెరు గుపరుస్తుంది, విషాన్ని తొలగిస్తుందంట. ఉసిరి జ్యూస్ తాగడం వలన ఇది ఏడాది పొడవునా శరీరానికి బలాన్ని వ్వడమే కాకుండా, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉసిరి రసం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి తక్షణ శక్తిని



అందిస్తుంది.. సీజన్ మారినా లేదా కాలుష్యం, ఒత్తిడి నుంచి శరీరం వేగంగా కోలుకోవడానికి సహాయ పడు తుంది. ప్రతి రోజూ తీసుకోవడం వలన ఎముకలు కూడా బలంగా తయారు అవుతాయి. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ తాగడం వలన ఇది ఏడాది పొడ వునా శరీరానికి బలాన్నివ్వడమే కాకుండా, రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉసిరి రసం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.. సీజన్ మారినా లేదా కాలుష్యం, ఒత్తిడి నుంచి శరీరం వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. ప్రతి రోజూ తీసుకో వడం వలన ఎముకలు కూడా బలంగా తయారు అవుతా యి. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రక్తం లోని చక్కరెస్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి. శరీరంలో చక్కెరస్థాయి పెరగకుం డా జాగ్రత్తలు తీసుకునే వారు, ప్రతి రోజూ ఉసిరి జ్యూస్‌ను తాగడం వలన వారికి మంచి ఫలితాలు ఉంటాయి. ఇది శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవం తంగా ఉపయోగించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయంట. ఉసిరి జ్యూస్ రక్తంలోని చక్కరెస్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి. శరీరంలో చక్కెరస్థాయి పెరగకుండా జాగ్రత్తలు తీసుకునే వారు, ప్రతి రోజూ ఉసిరి జ్యూస్‌ను తాగడం వలన వారికి మంచి ఫలితాలు ఉంటాయి. ఇది శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించడంలో సహాయ పడుతుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయంట.

## అవని



# పల్లెల్లో సాగు సందడి...

తొలకరి చినుకులతో మురిసిపోయిన రైతన్న సాగుకు సన్నద్ధం అవుతున్నాడు. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చి తొలకరి వర్షాలు కురిశాయి. తొలకరితో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈసారి విస్తారంగా వర్షాలు కురుస్తాయనే భరోసాతో సాగుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మూలకు వేసిన నాగలి చేతిలో పట్టుకుని మురిసిపోయిన రైతన్న పంట పొలంలొ అడుగు పెట్టాడు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సాగు పనులకు సమాయత్తమయ్యాడు. పాకల నుంచి పశువుల పెంటను పొలాల్లో పోస్తున్నారు. దుక్కి దున్నుతూ.. అచ్చు కొడుతూ.. పత్తి గింజలేస్తూ.. ఎరువులు.. విత్తనాలు కొనుగోలు చేస్తూ అన్నదాతలు ఎవుసం పనుల్లో బిజీ అయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లోని అటవీ గ్రామాల్లో ఎవుసం పనుల్లో రైతన్నలు కనబడిన దృశ్యాలను 'నినాదం' కెమెర క్లిక్ మనిపించింది.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**



# టీ, కాఫీలను రోజూ ఎడా పెడా తాగుతున్నారా..?

రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి మళ్లీ పడుకునే వరకు చాలా మంది టీ, కాఫీలు తెగ తాగేస్తుంటారు. ఇంకా చెప్పాలంటే రాత్రి పూట కూడా ఈ పానీయాలను తాగే వారు చాలా మందే ఉన్నారు. పని ఒత్తిడి లేదా మరే ఇతర కారణాల వల్ల అయినా సరే టీ, కాఫీలను తాగే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. అయితే వాస్తవంగా చెప్పాలంటే రోజూ మోతాదుకు మంచి టీ, కాఫీలను తాగితే ఆరోగ్యానికి హాని చేస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీ, కాఫీల్లో ఉండే కెఫీన్ మనకు హాని కలిగిస్తుందని వారు అంటున్నారు. మోతాదుకు మించి టీ, కాఫీలను సేవించడం వల్ల దుష్పరిణామాలు కలుగుతాయని వారు అంటున్నారు.

**రోజుకు ఎన్ని కప్పులు..?** టీ, కాఫీల్లో కెఫీన్ ఉంటుందన్న విషయం తెలిసిందే. మన శరీరానికి రోజుకు 400 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ చాలు. అంతకు మించితే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక కప్పు టీ లేదా కాఫీ తాగితే సుమారుగా 100 మిల్లీగ్రాముల మేర కెఫీన్ లభిస్తుంది. అంటే టీ లేదా కాఫీ ఏదైనా సరే రోజుకు 4 కప్పులకు మించకుండా తాగాలన్నమాట. కానీ కొందరు రోజుకు 10 కప్పుల వరకు తాగుతుం



టారు. ఇది ఆరోగ్యా నికి చేటు చేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. టీ, కాఫీలను అధికంగా తాగడం వల్ల ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు కలుగుతాయి. నాడీ మండల వ్యవస్థ ప్రభావితం అవుతుంది. కంగారుగా ఉంటారు. నిద్రలేనట్లు, విశ్రాంతి లేనట్లు అనిపిస్తుంది.

**నిద్రకు భంగం..** టీ, కాఫీలను తాగడం వల్ల మన శరీరంలో చేరే కెఫీన్ మెలటోనిన్ ఉత్పత్తి కాకుండా అడ్డుకుంటుంది. ఇది నిద్ర హార్మోన్. రాత్రి పూట మన శరీరంలో ఈ హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. దీని వల్లే మనం చీకటి పడగానే ఆటోమేటిగ్గా నిద్రిస్తాం. అయితే టీ, కాఫీలను తాగడం వల్ల వచ్చే కెఫీన్ మెలటోనిన్ ఉత్పత్తి కాకుండా చూస్తుంది. దీంతో రాత్రి అయినా కూడా నిద్ర పట్టదు. దీర్ఘకాలంలో ఇది నిద్రకు అవాంతరం కలిగించ డమే కాకుండా నిద్రలేమి వచ్చేలా చేస్తుంది.

కనుక టీ, కాఫీలను మోతాదుకు మించి తాగడం మంచిది కాదు. వీటిని అధికంగా సేవించడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా జీర్ణాశయంలో ఆమ్లాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను కలగజేస్తుంది. కొందరికి కడుపులో మంట కూడా వస్తుంది.

## నినాదం మార్కెట్

# భారత్‌లో తొలి టెస్లా షోరూం

## జూలై నుంచి మోడల్ వై ఈవీల అమ్మకాలు..!



ఎలక్ట్రానిక్ కార్ల తయారీలో దిగ్గజంగా పేరొందిన టెస్లా కంపెనీ భారత్‌లో అడుగుపెట్టనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించేందుకు టెస్లా యాజమాన్యం సిద్ధమవుతోంది. జూన్‌లో ముంబై కేంద్రంగా 'మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ' కార్లను అమ్మేందుకు సన్నాహకాలు చేస్తోంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని న్యూయార్క్‌లోని బ్లూమ్‌బర్గ వార్తా కథనం పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడిందని సదరు మీడియా సంస్థ తెలిపింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ. అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా, అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగా లను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది.

# సన్ టీవీలో ఇంటి పోరు



దక్షిణాదిలో బలమైన నెట్‌వర్క్ కలిగిన సన్ టీవీ గ్రూప్ ప్రమోటర్ల కుటుంబంలో అగ్గి రాజుకుంది. సన్ టీవీ గ్రూప్ అధినేతగా ఉన్న తన అన్న కళానిధి మారన్, వదిన కావేరి మారన్ కుట్ర, మోసపూరితంగా 2003లో 12 లక్షల షేర్లను ఏకపక్షంగా కేటాయించుకోవడం ద్వారా కంపెనీలో మెజారిటీ వాటాలను చేజిక్కించుకున్నారని చెన్నై సెంట్రల్ లోక్‌సభ సభ్యుడు, ఆయన సోదరుడు దయానిధి మారన్ ఆరోపించారు. అంతేకాకుండా కళానిధి, కావేరి మారన్‌తో పాటు వారి సన్నిహితులైన కంపెనీకి చెందిన మరో ఆరుగురికి లీగల్ నోటీసులు జారీ చేశారు. సన్ టీవీ గ్రూప్ పూర్తిగా తన ఆజమాయిషీ లో ఉంచుకునేలా కళానిధి మోసపూరిత చర్యలకు పాల్పడినట్లు దయానిధి ఆ నోటీసుల్లో ఆరోపించారు. ఏకపక్షంగా 12 లక్షల షేర్ల బదిలీ: 2003లో సన్ టీవీ నెట్‌వర్క్ షేర్ల విలువ ఒక్కొక్కటి సుమారు రూ.2,500 నుంచి రూ. 3,000 మధ్యన ఉంటే, తన అన్న, వదిన ఆ 12 లక్షల షేర్లను కేవలం రూ.10 ముఖ విలువకే ఏకపక్షంగా కేటాయించుకున్నట్టు దయానిధి మారన్ తెలిపారు. ఈ కేటాయింపు లకు తన ఆమోదం గానీ, మరో ప్రమోటరైన కరుణానిధి కుటుంబసభ్యుల ఆమోదం గానీ లేదని స్పష్టం చేశారు. డివిడెండ్ల రూపంలో రూ.5,926 కోట్ల లబ్ధి: ఈ అక్రమ కేటాయింపుల ద్వారా 2003 నుంచి 2023 వరకు డివిడెండ్ల రూపంలోనే కళానిధి మారన్, ఆయన భార్య రూ.5,926 కోట్ల అనుచిత లబ్ధి పొందారని ఆరోపించారు. గత ఏడాది (2024) కూడా వీరిరువురు సన్ టీవీ నుంచి డివిడెండ్ రూపంలో రూ.455 కోట్ల లబ్ధి పొందినట్టు తెలిపారు. కరుణానిధి కుటుంబ వాటా బదిలీకైతే కళానిధి మారన్, ఆయన భార్య పైసా కూడా చెల్లించలేదన్నారు. కంపెనీని, కంపెనీ ఆస్తులను చేజిక్కించుకునేందుకే వీరు కుట్రపూరితంగా ఈ పని చేసినట్టు దయానిధి మారన్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నేరంతో సన్ టీవీలోని ఇతర వాటాదారులకు పూడ్చలేని నష్టం వాటిల్లిందని ఆరోపించారు. వారం రోజుల్లో ఈ మోసాన్ని సరిదిద్ది తమ వాటాను పునరుద్ధరించక పోతే కోర్టుకు వెళతానని దయానిధి మారన్ ఆ నోటీసుల్లో హెచ్చరించారు. అంతా సక్రమమే: కాగా సన్ టీవీ నెట్‌వర్క్ దీనిపై శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ వాటాల కేటాయింపు, బదిలీ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని, ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలు జరగలేదని పేర్కొంది. సన్ టీవీ నెట్‌వర్క్‌లో కళానిధి మారన్ 75 శాతం వాటా కలిగి ఉన్నారని తెలిపింది. మారన్ సోదరుల మధ్య తలెత్తిన విభేదాలు పూర్తిగా కుటుంబపరమైనవి, వ్యక్తిగతమైనవని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ వివాదం సంస్థ వ్యాపార కార్యకలాపాలపై ఎంత మాత్రం ప్రభావం చూపించదని పేర్కొంది. కాగా ఈ వార్తలతో శుక్రవారం ఇంట్రాడేలో సన్ టీవీ షేరు ఐదు శాతానికిపైగా నష్టపోయి చివరకు 1.09 శాతం నష్టంతో రూ.606.80 వద్ద క్లోజైంది.

## హుజురాబాద్ ఎమ్మెల్యే

# పాడి కౌశిక్ రెడ్డికి బెయిల్

- సుదీర్ఘ విచారణ అనంతరం తీర్పునిచ్చిన జడ్జి
- బెదిరింపుల కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఉదయం నుంచి ఓరుగల్లులో హైడ్రామా
- కక్షసాధింపు చర్యలంటూ గులాబీ లీడర్ల ఆగ్రహం
- బెయిల్ రాకతో సంబురల్లో బీఆర్ఎస్ శ్రేణులు
- రోడ్డుపై బైఠాయించిన నిరసన వ్యక్తం చేసిన పాడి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బెయిల్ లభించింది. సుదీర్ఘ విచారణ అనంతరం సొంతపూచికత్తుపై బెయిల్ ఇస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శంషాబాద్ ఎయిర్?పోర్టులో అరెస్ట్ చేసిన వరంగల్?కి తరలించారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన కట్టా మనోజ్ రెడ్డికి హుజూరాబాద్ సెగ్మెంట్ పరిధిలోని కమలాపూర్ మండలం వంగపల్లి శివారులో గ్రెనేట్ క్వారీ ఉంది. తన పరిధిలో ఉండటంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరచూ బెదిరింపులకు దిగుతున్నాడని, క్వారీ నడవాలంటే రూ.50 లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్?లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ కేసును కొట్టేయాలని పేర్కొంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం కొట్టేసింది. తాజాగా అదే బెదిరింపు కేసులో కౌశిక్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని వేసిన మరో పిటిషన్?ను సైతం హైకోర్టు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు నోటీసులు జారీచేస్తూ విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది. దీంతో కౌశిక్ రెడ్డి గత రాత్రి శంషాబాద్ ఎయిర్?పోర్టు సమీపంలో ఉన్నాడని తెలుసుకున్న సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఇక కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై ఉదయం నుంచి హైడ్రామా కొనసాగింది. కౌశిక్‌ది అక్రమ అరెస్ట్ అంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి కక్ష సాధిస్తోందంటూ ఆరోపించారు.

**సీపీని కలిసిన గులాబీ నేతలు..** గ్రానైట్ క్వారీ వ్యాపారి మనోజ్ రెడ్డిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సుబేదారి పోలీసులు శుక్రవారం రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసి వరంగల్‌కు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదైంది. దీంతో కౌశిక్ రెడ్డి కేసుకు సంబంధించి బీఆర్ఎస్ నేతలు వరంగల్ చేరుకుని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, లీగల్ టీమ్ సీపీని కలిశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసు సెక్షన్లను మార్చాలని వారు కోరారు. లీగల్ అడ్వైజర్లతో మాట్లాడి చెప్తానని సీపీ సమాధానం ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ నేతలు తిరిగి వెళ్లిపోయారు.

**పర్సంటేజీల సర్కార్..**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కోర్టులో హాజరుపర్చే ముందు సుబేదారి పోలీసులు వైద్య చికిత్సల కోసం ఎంజీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోలీస్ వాహనం దిగిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జై తెలంగాణ అని, రేవంత్ రెడ్డి సర్కార్ పర్సంటేజీ సర్కార్ అంటూ నినాదాలు చేశారు. ఇక ఎజీఎంలోని అత్యవసర విభాగంలో కౌశిక్ రెడ్డికి వైద్య పరీక్షలు చేశారు. పాడిని తీసుకొచ్చిన నేపథ్యంలో ఎంజీఎం ఆసుపత్రి వద్ద పోలీసుల భారీ బందోబస్తు నిర్వహించారు.

**ప్రశ్నిస్తే కేసులా...?**

**: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కౌశిక్ రెడ్డి పైన కేసులు పెట్టడం ఇదే ప్రథమం కాదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే పాడిని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రశ్నిస్తూ.. ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కౌశిక్ పై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ లో కేసు పెట్టారని, సాక్ష్యాలు లేకపోవడం వల్ల ఇన్ని రోజులు కాలయాపన చేశారని విమర్శించారు. కేసుపెట్టిన వ్యక్తిపై అనేక ఆరోపణలు ఉన్నాయని, రేవంత్ రెడ్డి స్థాయిలో ఒత్తిడి తెచ్చి కౌశిక్ రెడ్డి ని ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. కౌశిక్ రెడ్డికి బెయిల్ రాకుండా కుట్రలు చేసి జైలుకు పంపాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్ పై కూడా అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రేవంత్ పాలన అట్టర్ ఫ్లాప్ అని.. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. లోకల్ బాడీ ఎన్నికల కోసమే నేతలను అరెస్ట్ చేశారన్నారు. తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మంత్రుల్లో కో ఆర్డినేషన్ లేదన్నారు. పరిపాలన కంట్రోల్ లో లేదు.. ఎవరికి వారు దోచుకు తింటున్నారని, రాహుల్ మాట రేవంత్ వినే పరిస్థితి లేదని... రేవంత్ మాట రాహుల్ గాంధీ వినే పరిస్థితి లేదని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

**కుట్రపూరిత కేసులు**

**: మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ, కుట్రపూరిత కేసులు పెడుతున్నారని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ...కౌశిక్ రెడ్డి అరెస్ట్ కాంగ్రెస్ కక్షపూరిత చర్యగా అభివర్ణించారు. ప్రజల తరపున పోరాడుతున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లను కేసుల పేరుతో కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని పేర్కొన్నారు. అయినా ప్రజల తరపున గులాబీ శ్రేణులు పోరాడుతారని, జై తెలంగాణ అన్న మా నాయకులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, గులాబీ శ్రేణుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నామని చెప్పారు. కేసులకు అక్రమ అరెస్ట్ లకు భయపడేది లేదని, పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజా క్షేత్రంలో

తెలంగాణ ఉద్యమానికి

# ఊపిరే ప్రొఫెసర్ జయశంకర్

- సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకున్నం
- జయశంకర్ ఆశయాలతో ముందుకు వెళ్తాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్



**మంథని టౌన్ జూన్ 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసి తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణం లోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లుఅర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. పోరాటయోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్లు చూపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోకీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలనఅందించారని అన్నారు. జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ చూపిన ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతుంది

- వ్యక్తిత్వ వికాసానికి యోగ దోహదం
- మానసిక,ఆరోగ్యాన్నిచ్చేది యోగ మాత్రమే
- సెల్‌ఫోన్‌లకుపరిమితమైతే ఆరోగ్యం ధ్వంసమే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని టౌన్ జూన్ 21 (నినాదం న్యూస్)** యోగాతోనే క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతుందని, ప్రతి మనిషి వ్యక్తిత్వ వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుం దని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆయన యోగా ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు యోగ మనిషికి అవసరం లేని సమయంలోనే ఆవిర్భావం చెందిందని, ఆనాడు గొప్పగా ఆలోచన చేసి రేపటి తరాల కోసం యోగాను సృష్టించారని అన్నారు. అయితే యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మేధస్సును పెంచే శక్తి ఉందన్నారు. నేటి కంప్యూట రీకరణ యుగంలో ప్రతి ఒక్కరు సెల్ ఫోన్‌లకు పరిమితమై తమ ఆరోగ్యాలను ధ్వంసం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో పుట్టిన యోగాను ఈనాడు ప్రపంచమంతా అనుసరిస్తోందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే కుటుంబాలకు ప్రమాదం ఏర్పడుతుందని, ఆస్పత్రుల పాలై ఇటు ఆరోగ్యపరంగా ఆటు ఆర్థికపరంగా నష్టపోవద్దని ఆయన సూచించారు. యోగ సాధన చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయని, ప్రతి ఒక్కరు అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ప్రజలం దరికి యోగ దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు

## దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు ఆవిష్కరణ



**సుల్తానాబాద్, జూన్ 21(నినాదం న్యూస్):** దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలనే కరపత్రా లను పూసల పెద్దమ్మ గుడి వద్ద రైస్ మిల్ ఆపరే టర్స్ యూనియన్ తో కలిసి సిఐటియు జిల్లా కా ర్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,కార్మికులకు న ష్టం చేస్తూ,యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,ప్రభుత్వరంగసం స్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు.కార్మికులంద రికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇ వ్వాలని తదితర డిమాండ్స్ తో జులై 9న దేశవ్యా ప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక, ఉద్యోగ సం ఘాలు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె లో సుల్తా నాబాద్ రైస్ మిల్ ఆపరేటర్స్ అందరూ పాల్గొని జయప్ర దం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌన్ల బ్ర హ్మచారి,మాతంగి రాజమల్లు,పూసాల సంపత్, బండారి తిరుపతి,స్వామి మహేందర్, రాజమౌ ళి,సుధాకర్ రావు,విలాస్, మహేందర్ తదితరు లు పాల్గొన్నారు.

# మా కుమారునికి న్యాయం చేయాలని తల్లిదండ్రుల ధర్నా



**మంథని టౌన్ జూన్ 21 (నినాదం న్యూస్) :** పోలీస్ దెబ్బలకు చావు బ్రతుకు మధ్య కొట్టు మిట్టాడుతున్న తమ కుమారునికి న్యాయం జరిగేలా చూడాలని శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై తల్లిదండ్రులు ధర్నా చేశారు. శ్రీపాద కాలనీలో నివాస ముంటున్న హోంగార్డు దేవేందర్ కుమారుడు రాజ్ కుమార్ ను మంథని పోలీసులు కొట్టిన దెబ్బలకు తీవ్రంగా గాయపడి, మనస్థాపంతో ఆత్మహత్య చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న తమ కొడుకు రాజ్ కుమార్ ను రక్షించాలని అంబులెన్స్ లో ఉంచి బాధితుడి తల్లిదండ్రులు మంథని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాకు దిగారు.బాధితుడి తండ్రి దేవేందర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో పనిచేసే నా కుమా రునికి సరైన న్యాయం జరగలేదని, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని పోలీస్ డిపార్ట్మెంట్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.గత ఖరీఫ్ పంట కొనుగోలు సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గొడవలకు పాల్పడు తున్నారంటూకొంతమంది ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అకారణంగా తనకుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రంగా కొట్టి గాయ పరచడంతో తమ కుమారుడు విగత జీవుడై శరీరంలో ఎటువంటి చలనం లేక మంచానికే పరిమితమై విగతజీవుడై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై మంథని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధ్యులపై ఎటువంటి చర్యలుతీసుకోకుండా కేసును సాగదీసే ప్రయత్నంచేస్తున్నారన్నారు.తమ కుమారుడు ఈ స్థితికి రావడానికి కారణం మంథని పోలీసులేనని నా కుమారుని చావుకు కారణం కూడా వారే అవతారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మంథని పోలీసులు సామాన్య ప్రజానీకానికి పోలీస్ స్టేషన్లో సరైన న్యాయం చేయట్లేదని కొద్ది రోజుల క్రితం అత్తగారి వేధింపులు తట్టుకోలేక ఒక మహిళ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసే పరిస్థితి వచ్చింద నిఆ సంఘటన మరువక ముందే మళ్ళీ ఇప్పుడు ఈసంఘటన జరిగిందనిఅన్నారు.మంథని సీఐ రాజు గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యు లపై చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

# యోగా ఆరోగ్యానికి భోగ



**సుల్తానాబాద్, జూన్ 21 (నినాదం న్యూస్):** నిత్యం యోగ సాధన తో శరీర ఆరోగ్యానికి బోగ లభిస్తుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు ఐల రమేష్,మంద శ్రీనివాస్ గౌడ్ లు అ న్నారు.అంతర్జాతీయ యోగా దే పునస్కరించుకొ ని సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ డే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా అధ్యక్షుడు ఐల రమేష్ మాట్లాడుతూ, శా రీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమ గ్ర విధానాన్నిప్రోత్సహించడమేఅంతర్జాతీ య యో గా దినోత్సవ%శీ% అని అన్నారు.యోగాతో ప్రశాంత త, మానసిక ఆరోగ్యం మెరగవుతుందని యోగాస నాల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమ సమన్వయంతో పాటుఏకాగ్రత పెరుగు తుం దన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి మంద శ్రీని వాస్ గౌడ్ మాట్లాడుతూ,యోగాతో శారీరక మాన సిక దృఢత్వం మెరుగవుతుందని, యోగాతో పలు రుగ్మతల బారిన పడకుండా కాపాడుకునేందుకు యోగాఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అంతేకాకుండా జీవన విధానంలో ఒత్తిడి మానసి క ఆందోళనలతో సతమవుతున్న ప్రతి ఒక్కరు మ నసు ప్రశాంతంగాఉంచి అశాంతిని తగ్గిస్తుందన్నా రు.సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సులువైన సాధన మన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి చ్చేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్ వాకర్ అసోసియే షన్ సభ్యులు శాలువా తో సన్మానం చేయడం జ రిగింది.ఇందులో భాగంగా యోగ ప్రాధాన్యతను వివరి స్తూ ప్రత్యేక యోగాసనాలపై యోగా నిపు ణులు భానుజీ, ఆనందం, కట్ల రాజమౌళి, దేవర కొండ ప్రకాష్,గంధం రాజేష్ లు శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమిరి శెట్టి రా జలింగం, ముఖ్య సలహాదారులు కొమురవెల్లి భా స్కర్, క్యాషియర్ సుంక వేణు,యూనివర్సిటీ క్రీ డాకారుడు, ఉపాధ్యక్షుడు,చొప్పరి సుమన్, ప్రచా ర కార్యదర్శి కామని శ్రీకాంత్, సహకార కార్యదర్శి ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందు కూరి కుమార్, కొలిపాక రవీందర్, ఉల్లంగుల శ్రీనివాస్, సాదుల సుగుణాకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మాదరబోయినరాజేంద్రప్రసాద్,పల్ల సురేష్, ఎల్ల య్య,పిడుగు పోషాలు,నిట్టూరి శ్రీనివాస్,లింగ మూర్తి, రమేష్, ప్రభాకర్,రామ చంద్రం, కరాటే మా స్టర్ సతీష్, మద్దెల కొమురయ్య, శ్రీనివాస్, వెంక టేశం, కమలాకర్, చంద్రమౌళి, రమణ, షేక్, రామ కృష్ణ, రాజు, రాకేష్, సల్కం శ్రీనివాస్, బూడిద స్వా మి, వెల్డింగ్ శ్రీనివాస్, సంజీవరెడ్డి, రామారావు, కొ య్యడ సంతోష్,వెంకటేష్, బైరగొని ప్రభాకర్,ఆకా రి శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, కొల్లూరి అశోక్, సిరిపు రం రమేష్, ఎల్ల రాజు వీరాచారి, మంథని రమేష్, ఆరేపల్లి రాజు, పల్ల శ్రీనివాస్, తో పాటు వాకర్ స భ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



**మంథని టౌన్ జూన్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి వేడుకలను మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ సేవలు మరువలేనివని తెలంగాణ సాధనే జీవితంగా భావించి ఒక్కొక్కరిని పోగేసి కోట్లాదిమందిని కూడదీసి, కలాలను, గలాలను ఏకం చేసి గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని వ్యాప్తిజేసి రక్తపు చుక్క చిందకుండా ప్రజాస్వామ్య పోరాటానికి వ్యూహరచన చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించిన దార్శనికుడని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం సాగిన ఉద్యమాల్లో భావజాల వ్యాప్తికి తన జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ చరిత్రలో చిరకాలంనిలిచిపోతారని అన్నారు. మన నీళ్లు ,మన నిధులు ,మన ఉద్యోగాలు మనకు రావాలని తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ అని వారు కొనియాడారు.ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన సేవలను నేటి తరానికి గుర్తు చేయడమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, గొటికరి కిషన్ జి, పూసాల బాలాజీ , ఆర్ల నాగరాజు, వర్ష వేన మోహన్ ,నాగులరాజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో శాంతి



**సుల్తానాబాద్, జూన్ 21(నినాదం న్యూస్):** నిత్యం జీవితంలో ఒక గంట సమయం యోగాకు కేటాయిస్తేశరీరానికి మనశ్శాంతి లభిస్తుందని డా క్టర్ లెక్కల నగేష్ స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించు కొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో గానుగ వేదిక, వెలుగు రూ రల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగులచే కొ న్ని యోగాసనాలు, శ్వాసపై ధ్యాస ఎలా నిలపా లో నేర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లెక్కల న గేష్ మాట్లాడుతూ యోగా ద్వారా ప్రతి ఒక్కరిలో ఏకగ్రత వస్తుందని,మానసిక ప్రశాంతత కలుగు తుందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కు నీళ్ల బాటిల్స్ మరియు పండ్లను పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో వెలుగు సంస్థ సభ్యులు ము రళి కృష్ణ, పతంజలి మల్లేశం, గానుగ వేదిక సభ్యు లు కన్నం చైతన్య , శ్రీధర్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



**జమ్మికుంట, జూన్ 21 (నినాదం న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి శ్రీధర్ తెలిపారు. ఇల్లందకుంట మండలంలో 4వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా శనివారం రైతు వేదికలో నిర్వహించారు. సామాజిక తనిఖీ ప్రజా వేదికకు డీఆర్డీఏ జిల్లా అధికారి శ్రీధర్ పాల్గొని ఆడిట్ నిర్వహించారు. మండలంలోని 18 గ్రామాల్లో ఏప్రిల్ ఒకటి 2024నుండి మార్చి 31, 2025 సంవత్సరానికి సంబంధించి మండలంలో ఉపాధి పనులు రూ. 3.82 కోట్ల పనులు జరిగాయి. ఈ పనులకు గాను సామాజిక తనిఖీ నిర్వహించగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు నిర్లక్ష్యం వహిస్తూ రికార్డు మెయింటెనెన్స్ మాస్టర్ రోల్ లో పేర్లు రాయకపోవడం, రికార్డు ల విషయం లో పొరపాట్లు జరిగాయని అధికారులు గుర్తించారు.పలు గ్రామాల్లో అధికారుల సంతకాలు లేకుండా ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు.ఈజీఎస్ సిబ్బంది రికార్డుల్లో ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా పనిచేయాలని శ్రీధర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రదీప్ ఎంపీడీవో పుల్లయ్య, ఏపీవో రవికుమార్, తోపాటు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేరళ మోడల్ స్కూల్‌లో పుస్తకాల దందా



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 21(నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని కృష్ణ కాలనీలోని కేరళ మోడల్ హైస్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అధిక ధరలకు ఎలాంటి అనుమతులు లేకుండా రేకుల షెడ్డులో ఏర్పాటు చేసి అక్రమంగా విక్రయిస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం కేరళ మోడల్ స్కూల్ నందు వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఇదంతా తెలిసే జరుగుతుందా లేక విద్యాశాఖ కళ్ళుకప్పి పాఠశాల యాజమాన్యం మోసం చేస్తుందా అని ప్రశ్నించారు. అధిక రేట్లకు పుస్తకాలను అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్న పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ యాజమాన్యం దోపిడీ ఏంటని ప్రశ్నిస్తే తాళాలు వేసుకొని పారిపోయారని పేర్కొన్నారు.తప్పు చేయనప్పుడు తాళాలు వేసుకోవడం దేనికనీ ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా సంస్థలపై చేసే ప్రకటనలు జిల్లాలో విద్యాశాఖ అధికారులు తీరు పూర్తిగా విరుద్ధంగా ఉందన్నారు. విద్యాశాఖ ఆదేశాలతో ఎం ఆర్ సి సిబ్బంది వచ్చి పుస్తకాలు విక్రయించరాదని పాఠశాల యాజమాన్యంను హెచ్చరించారు. అనంతరం వారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి సన్నీ గౌడ్, యూఎస్ ఎఫ్ఐ కార్యదర్శి నాయకులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, జూన్ 21(నినాదం న్యూస్):** మండలంలోని శివకేశవ్ నగర్ కు చెందిన ఇటాన్కార్ శంకర్ 27. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్ గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించి తరుచూ భార్యతో గొడవ పడేవాడు. దీంతో ఆమె రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. ఈక్రమంలో అధికంగా మద్యానికి బానిసైన శంకర్ భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపానికి గురై ఈ నెల 28 న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగగా ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం




**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 21, (నినాదం న్యూస్):** మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతిరోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని, ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పిల్లలు, ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, వైద్యాధికారులు డా. పద్మజ, డా. నీరజ, ఆయుష్ వైద్యులు రవికుమార్, డా. ప్రసాద్, డా. అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్లో యోగా వేడుకలు



**కరీంనగర్, జూన్ 21(నినాదం న్యూస్):** స్థానిక అలుగునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరూ వసుధైక కుటుంబం అనే నినాదంతో వృక్షాసనం, తాడాసనం, వజ్రాసనం, ధనురాసనం, భుజంగాసనం,శవాసనం మొదలగు వివిధ యోగాసనాలు వేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఆంగ్ల అక్షరాల నమూనాలో యోగ , పాఠశాల పదాలతో వరుస క్రమంలో కూర్చుండి అందరినీ ఆకర్షించారు. చివరగా విద్యార్థులంతా పిరమిడ్ ఆకారంలో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, శారీరక, మానసిక ఆరోగ్యానికి, అనేక జబ్బులకు దివ్య ఔషధమే యోగ అని, యోగా చేయడం ద్వారా ఒత్తిడి ఆందోళన తగ్గుతుందని అన్నారు. యోగా ఒక వ్యక్తిని మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంచుతుందని, ఇది పిల్లలను పట్టుదలతో, ఓపికగా వారి లక్ష్యాల కోసం పని చేయడానికి నేర్పుతుందని అన్నారు.విద్యార్థుల తల్లి దండ్రులందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వియు ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, పిఇటీ లు జెట్టి శ్రీనివాస్,అశోక్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**వెల్గటూర్,జూన్21(నినాదం న్యూస్):**మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు కొనసాగించారు.అలాగే కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా ప్రాముఖ్యతను వివరించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రతి పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని నిర్వహించాలని, పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు యోగా ని ఒక దిన చర్యగా అందించాలని ఉద్దేశంతో అన్ని పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.దీనిలో భాగంగా ప్రాథమిక పాఠశాల పాశిగామా లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుండి సర్టిఫైడ్ యోగ టీచర్ గా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులకు స్థానిక దేవాలయం ప్రాంగణంలో ఆసనాలను,యోగ ప్రాధాన్యతను వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు.దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి యోగా సంఘం పాత్ర అనే అంశంలో పాఠశాలకు సర్టిఫికెట్ కూడా లభించింది.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రజిత అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆలయ చైర్మన్ బర్పాటి జనార్దన్,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ఖమ్మం (బయ్యారం), జూన్ 21 (నినాదం న్యూస్) :** పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్ల గూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుం దని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవ ర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేటలో రూ.మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.

# లీకేజీలకు మరమ్మతులు...

**నినాదం కథనానికి స్పందన**



**మహాముత్తారం, జూన్ 21(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో లంబాడి కాలనీ వద్ద సిసి నడిరోడ్డుపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలకు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపట్టారు. ఈ నెల 13న నడిరోడ్డుపై భగీరథ వాటర్ లీకేజీ అనే శీర్షికన నినాదం దినపత్రికలో ప్రచురమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు శనివారం పైప్‌లైన్ లీకేజీని గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టారు. గత నెల రోజులుగా పైప్‌లైన్ లీకేజీతో మిషన్ భగీరథ నీళ్లు వృథా కావడంతో పాటు నడిరోడ్డు బురద మయమై నడవలేని దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన నినాదం దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


నడిరోడ్డుపై భగీరథ వాటర్ లీకేజీ
పట్టించుకోని అధికారులు - ఇబ్బందుల్లో ప్రజలు



# కేసీఆర్‌తో మీకున్న లోపాయికారి ఒప్పందమేంది?

**సీబీఐకిస్తే ఫోన్ ట్యాపింగ్ దోషులను ఎప్పుడో శిక్ష పడేది**

**ఎందరో జీవితాలను నాశనం చేసిన ప్రభాకర్ రావుకు ఇంకా రాచమర్యాదలేంది**

**ఫోన్ ట్యాపింగ్ పై దమ్ముంటే సీబీఐ విచారణ కోరాలి.**

**హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది.**

**అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, జూన్ 21 (నినాదం న్యూస్) :** గత ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆ పని చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. "ఒకవేళ సీబీఐ నేరుగా విచారణ జరిపే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా ఆయనతోపాటు, కేసీఆర్, కేటీఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైళ్లో వేసేవాళ్లం. అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,ఫోన్ ట్యాపింగ్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై నిప్పులు చెరిగారు. ఫోన్ ట్యాపింగ్ పై మొట్టమొదట మాట్లాడిందే నేను. హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనివెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు. సిరిసిల్లనే ఎందుకు కేంద్రంగా ఎంచుకున్నారో కూడా అందరికీ తెలుసు. ప్రభాకర్ రావు అనేక మంది జీవితాలను నాశనం చేసిండు. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయిండు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లు మాత్రమే కాదు... చివరకి జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. అందుకే ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఎందుకంటే గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చినంక ఆ పని ఎందుకు చేయడం లేదు. పెద్దాయన కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు స్వయంగా వాంగ్మూల మిచ్చిన తరువాత కూడా కేసీఆర్ కు ఎందుకు నోటీసులివ్వడం లేదు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తెలినా కేటీఆర్‌కు ఎందుకు నోటీసులిచ్చి విచారించడం లేదు? మాకు నోటీసులిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కేసీఆర్ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమేంది.నాపై కేసీఆర్ 109 కేసులు పెట్టారు. ప్రభాకర్ రావు లాంటి నీచుడు మా ఫోన్లను వింటూ మా పార్టీ కార్యకర్తలతో, కుటుంబ సభ్యులతో సొంత విషయాలు మాట్లాడుకుంటే ట్యాప్ చేసి రాచిరంపాన పెట్టి ఉసురుపోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. అట్లాంటి వ్యక్తి కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకుని గడ్డాలు పెంచుకుని సిన్సియర్ వ్యక్తిలా మాట్లాడుతుంటే ఎవరూ నమ్మరు. ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం ప్రభుత్వం మానుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే సీఎంవోలో అడ్డా వేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తూ అందరి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి అమాయకుడిలా నటిస్తుంటే నమ్మేదెవరన్నారు.మా అత్తమ్మ చనిపోతే 5వ రోజు ఇంటికొచ్చి రాత్రిపూట నైట్ డ్రెస్ వేసుకునే వచ్చేదాక ఏమీ మాట్లాడని పోలీసులు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు నైట్ డ్రెస్ మీద నన్ను గుంజుకుపోయి తెల్లవార్లు 6 జిల్లాలు తిప్పుతూ అరెస్ట్ చేశారు. ప్రభాకర్‌రావు నా దగ్గరున్న పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణను నేను స్వయంగా విన్నానన్నారు.

# వేబ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..!

**వేబ్రిడ్జి కోసం స్థలం అప్పగించిన రెవెన్యూ అధికారులు**

**ఎన్‌వోసీ ఇచ్చిన పంచాయతీ అధికారులు**

**నినాదం ఎఫెక్ట్**


స్థలం కేటాయించిన కాపీని అందిస్తున్న తహసీల్దార్ రవీందర్

**మంగపేట, జూన్ 21 (నినాదం న్యూస్) :** అక్రమ నిర్మాణంపై ఉదాసీనత, వే బ్రిడ్జి నిర్మాణం నిలుపుదలలో మీనమేషాలు, మొక్కుబడిగా పరిశీలన, నోటిమాటలకే పరిమితం.. చర్యలు శూన్యం, చేతులెత్తేసిన స్థానిక అధికారులు, జిల్లా స్థాయి అధికారులైనా పట్టించుకునేనా?, అధికారుల తీరుపై విమర్శలు అంటూ ఇటీవల నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి అటు రెవెన్యూ , ఇటు పంచాయతీ అధికారులు స్పందించారు. వే బ్రిడ్జి కోసం రెవెన్యూ అధికారులు స్థలం అప్పగించగా, వే బ్రిడ్జి నిర్మాణం కోసం పంచాయతీ అధికారులు ఎన్‌వోసీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వివరాలు. మండలం లోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపంలో ప్రభుత్వ స్థలంలో రోడ్డు ప్రక్కనే కనీసం రోడ్డు మార్జిన్ కూడా వదిలిపెట్టకుండా నిభందనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసి) ఏర్పాటు చేస్తున్న ఈ వే బ్రిడ్జికి ఎలాంటి అనుమతులు లేవు. మల్లూరు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి (ఎన్‌వోసీ) తీసుకోకుండానే వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అంతే కాక వే బ్రిడ్జి నిర్మిస్తున్న ప్రదేశం ప్రభుత్వ స్థలం కాగా ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు అప్పగించలేదు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం సమీపంలో ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా చేపట్టిన వే బ్రిడ్జి నిర్మాణం నిలుపుదల విషయంలో స్థానిక అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ విషయాన్ని జిల్లా అధికారులైనా పట్టించుకునేనా అంటూ ఇటీవల నినాదం దినపత్రికలో ప్రత్యేక కథనం వచ్చింది. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు మేరకు శనివారం మల్లూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డి.అజ్మత్ పాషా ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి వే బ్రిడ్జి ఏర్పాటు కోసం ఎన్‌వోసీ ఇచ్చారు. అదే విధంగా వే బ్రిడ్జి నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ 3 గుంటల విస్తీర్ణంగల ప్రభుత్వ స్థలాన్ని టీజీఎండీసికి మోక అప్పగిస్తూ ఆర్డర్ కాపీ అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా వే బ్రిడ్జి నిర్మాణం మొత్తం పూర్తయి కార్యకలాపాలు కొనసాగుతుండగా గ్రామ పంచాయతీ అధికారులు ఎన్‌వోసి ఇవ్వడం, రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించడం చూస్తుంటే చట్టాలు, నిభందనలు, అనుమతులు అనేవి సామాన్య ప్రజల కోసమేనా? అందరికి ఒకే విధంగా వర్తించవా అని అధికారుల తీరుపై విమర్శలు వినవస్తున్నాయి.


అక్రమ నిర్మాణంపై ఉదాసీనత
నినాదం

# చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

**జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ నుండి ఒలంపిక్ రన్ ను ఒలంపిక్ టార్చ్‌తో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ లో ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని, ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని, ఒలంపిక్ డే సందర్భంగా విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సర్దార్ సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, యూత్ స్పోర్ట్స్ క్రీడల శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



N NADAM CINEMA



## కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా..

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకొచ్చాడు.

## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ..



ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయా ళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారం భంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్‌షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్‌గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుం ది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి.

## నా బాడీ నా ఇష్టం.. : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



## 'నిహారిక'కు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం..

**నాగబాబు**



మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్‌కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు. నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741